

# నేనొక
# సాధారణ
# స్వయం సేవకును

Scanned with CamScanner

ప్రథమ ముద్రణ :
ఉగాది, ఈశ్వరనామ సంవత్సరం,
ఏప్రిల్, 1997

ప్రచురణ :
నవయుగ భారతి ప్రచురణలు
3-4-705/4, నారాయణగూడ
హైదరాబాద్ - 500 029.

ప్రతులకు :
సాహిత్య నికేతన్
కేశవనిలయం, బర్కత్‌పురా
హైదరాబాద్ - 500 027

సాహిత్యనికేతన్
ఏలూరు రోడ్డు,
విజయవాడ - 520 002

వెల : రూ. 10-00లు.



# ముందుమాట

బుద్ధి మరియు భాష మానవునికి భగవంతుడు ప్రసాదించిన గొప్ప వరములు. వాటి సహకార, సంస్కారాలవల్ల మనిషికి మానవత్వం లభిస్తుంది. సుసంస్కారాలవల్లనే మానవుడు మానవత్వం నుండి దైవత్వం వైపు పయనించ గలుగుతాడు. మనిషికి కొన్ని పూర్వజన్మ సంస్కారాలు ఎలాగూ వుంటాయి. వాటితో బాటు ప్రత్యక్ష జీవితంలో సంస్కారాల నివ్వగల మాతా-పితరులు, గురుజనులు, విద్య, మహాత్ముల సాహచర్యము, కొన్ని సంఘటనలు, జీవన ఘట్టాలు, ప్రసారసాధనాలు మొదలగు వాటితోబాటు ''మంచి సాహిత్యం'' కూడా ఎంతో మహత్తరమైన ప్రభావాన్ని సమాజంలో కలుగజేస్తుంది. ఉన్నత శ్రేణిగల ఆలోచన రేకెత్తించే సాహిత్యం ద్వారా మంచి సంస్కారాలు కలిగినప్పుడే దాని విశిష్టతను సమాజం గుర్తిస్తుంది.

మహా తపస్వియైన ప.పూ.శ్రీ గురూజీ గోళ్వల్కర్ (రా.స్వ.సంఘ ద్వితీయ సర్ సంఘచాలకులు) ''సాధారణ స్వయంసేవక్ - అతని కర్తవ్యము, ఆచరణ- వాటి విశిష్టత'' - వీటిపై ఇచ్చిన అమూల్య సందేశం ఈ చిన్న పుస్తకంలో పొందుపరచబడింది.

అభ్యుదయ ప్రకాశన్, డోంబివలీ (ముంబాయి) వారు హిందీలో ప్రచురించారు. దీనిని తెలుగులో ప్రచురించడానికి అనుమతించారు. వారికి, అనువాదము చేసిన హైందవి గారికి మా ధన్యవాదములు. దీనితో పాటుగా మా. శ్రీ సురేశ్ రావు కేతకర్‌జీ ''సంఘ కార్యకర్త'', మా. శ్రీ కౌశల్ కిషోర్ జీ ''సంఘ కార్యంలో సంపర్క విభాగ్'' కూడా అందిస్తున్నాము.

- ప్రకాశకులు

Scanned with CamScanner

# ప్రస్తావన

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ద్వితీయ సర్‌సంఘచాలక్ పరమ పూజనీయ శ్రీ గురూజీ అంటే శ్రీ మాధవ సదాశివ గోల్వాల్కర్ చేసిన అమూల్యమైన ఉపన్యాస సారాంశమిది.

చాలామంది స్వయంసేవకులు 'నేనొక సాధారణ స్వయంసేవక్'ను అనే పదాలతో పరిచయం చేసుకుంటారు. ఇంత చిన్న పదాలతో కూడిన ఈ పరిచయ వాక్యాన్ని ఆధారం చేసుకొని పరమ పూజనీయ శ్రీగురూజీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విశిష్టతలను ఇందులో ప్రతిపాదించారు.

ఆద్య సర్‌సంఘచాలక్ పరమపూజనీయ శ్రీ డాక్టర్ హెడ్గేవార్ జీవితంలోని అనేక సంఘటనలను పేర్కొంటూ, సమాజంలో మన వ్యవహారం ఎలా ఉండాలి, శాఖను ఎలా నడపాలి, శాఖ జరుగుతున్న స్థలానికి చుట్టుప్రక్కలగల ప్రజలతో మనం ఎలాంటి సంబంధాలు కల్గి ఉండాలి. స్వచ్ఛమైన సౌశీల్యత ఎందుకు, మన వ్యవహారం స్నేహపూర్వకంగా ఎందుకు ఉండాలి ఇలాంటి అనేక విషయాలను అత్యంత సులభంగా, ఒక పద్ధతిలో, అర్థమయ్యేరీతిలో తెలియజేశారు.

'సాధారణ సంఘ స్వయంసేవక్‌ను', అని చెప్పేదాన్లో 'సాధారణత' ఏమీలేదు. అందులో ఒక విచిత్రమైన 'అసాధారణత' ఉంది. ఆ అసాధారణత అనేది లేశమైనా కనిపించదు పైగా అది 'అభిమానానికి' చాలా దూరం. అయినా శ్రీ గురూజీ - సాధారణ స్వయంసేవక్ కావడం గౌరవ చిహ్నం. గర్వంగా భావించడానికి దానికి మించిన విషయం మరొకటి లేదు. పదవి,



అధికారం అనేవి కేవలం వ్యవస్థకు సంబంధించిన విషయాలు అయితే స్వయంసేవక్ కావడం అనేది మూలాధారం అన్నారు.

ఈ ఉపన్యాసంలో మరో మౌలికమైన విషయం కూడా వచ్చింది. మనం సంపూర్ణ హిందూ సమాజ సంఘటనం చేయాలి. అంటే 'హిందూ సమాజంలో ఒక చిన్నపాటి సంస్థను నిర్మించడం' అని ఉద్దేశ్యంకాదు. మొత్తం హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం మన లక్ష్యం. మన కళ్ళెదుట ఈ మొత్తం సమగ్ర సమాజ చిత్రం ఉండాలి. సమాజంలోని వ్యక్తులందరూ సంఘస్థాన్‌కు వస్తారనేది మన ఊహ కాదు. అయినా 'నగర వాసులు, గ్రామవాసులు, వనవాసులు అందరూ మన బంధువులే. వీళ్ళందరితో మనకు సత్సంబంధాలు ఉండాలి. ఆత్మీయత, స్నేహం, విశ్వాసం, పరస్పర సహకార సంబంధాలు నిరంతరం కల్గి ఉండాలి. వీటి గురించి మనం ఆలోచించాల్సి ఉంది. శ్రీ గురూజీ ఇలా అంటారు. 'ఇందుకొరకు ఎంతమంది కార్యకర్తలవసరమో, అంతమంది కార్యకర్తలున్న అన్ని శాఖలు, దేశమంతటా వ్యాపితమై, నిత్యమూ జరిగే శాఖలు కావాలి'. సాధారణ స్వయంసేవక్‌పై ఈ బాధ్యత ఉంది. అంతేకాదు ఈ కార్యం జీవితాంతం చేయగలగాలి. శ్రీ గురూజీ చెప్పిన ప్రకారం ఇలాంటి సాధారణ కార్యకర్తకు 'అసాధారణ శ్రేష్ఠత మరియు గౌరవం లభిస్తుంది'. వారు ఈ విషయం చెప్పిన రోజుల్లో ఎంత ప్రాధాన్యత ఉందో అంతకంటే కూడా అది నేడు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. సంఘ సిద్ధాంతం, అనుశాసనయుత కార్యక్రమాలు, పథ సంచలనం లాంటి వాటిద్వారా సంఘం గురించి సమాజానికి కలిగే పరిచయం కంటే సాధారణ స్వయంసేవకుల ద్వారా జరిగే పరిచయమే ఎక్కువ. సంఘం

Scanned with CamScanner

ఎలాఉండో, గుర్తించడానికి ఉత్తమమైన, ప్రభావవంతమైన సాధనం - సాధారణ స్వయంసేవక్. సమాజ హృదయంలో సంఘ స్వరూపం, సచ్ఛీలత ప్రతిబింబించాలంటే కేవలం సాధారణ స్వయంసేవక్ ఆచరణద్వారానే అది సాధ్యం. సాధారణ స్వయంసేవక్ అనేది ఇంత 'గొప్ప బాధ్యత' అన్నమాట. స్వయంసేవకులమైన మనం ఆ బాధ్యతను గుర్తించాలనేదే శ్రీ గురూజీ ఆకాంక్ష. సాధారణతలోని అసాధారణత యొక్క రహస్యమిదే. వారి ఈ ఉపన్యాసం స్వయంసేవకులందరినీ తప్పక అంతర్ముఖులను చేయగలదని నా విశ్వాసము.

**- మాధవ గోవింద వైద్య**

అఖిలభారతీయ ప్రచార ప్రముఖ్



# నేనొక సాధారణ స్వయంసేవకును

స్వయంసేవకులతో మాట్లాడుతున్నప్పుడు ఎవరినైనా వారి పరిచయం చేయమని అడిగితే చాలా మంది స్వయంసేవకులు 'నేను సాధారణ స్వయంసేవక్‌ను' లేదా 'మామూలు స్వయంసేవక్‌ను' అంటుంటారు. అనేకసార్లు ఇలా చెప్పడంలో ఉద్దేశ్యమేమిటంటే, 'సంఘకార్యంలో నాకు ఎలాంటి బాధ్యత లేదు' అని చెప్పడమే. ఒక వేళ ఏదైనా బాధ్యత గటనాయక్, గణశిక్షక్ లాంటివి ఉన్నట్లైతే వాటి పనిచేయాల్సి వస్తుంది. అంటే సంఘశాఖకు అందరూ వచ్చేట్లు చూడటం, వాళ్ళ ఇళ్ళకు వెళ్ళడం, మాట్లాడటం, పిలవటం లాంటి పనులు గటనాయక్, గణశిక్షక్‌ల పని. ఇది మా బాధ్యత అనే భావన అలాంటి వారి గొంతునుండి వెలువడుతుందన్న మాట.

## గౌరవ ప్రదము

'సాధారణ స్వయంసేవక్' అనే శబ్దం చాలా మంచిది. ఎందుకంటే మన మందరమూ సాధారణ స్వయంసేవకులమే. అసాధారణమనేది ఎవరిలో ఉంది? సంఘంలో నాకు ప్రముఖ స్థానముందని ప్రజలంటూ ఉంటారు. ఆంగ్లంలో ఛీఫ్ ఆఫ్ ఆరెస్సెస్ (Chief of R.S.S) అంటుంటారు. అయితే నాలో అసాధారణమైన, అసామాన్యమైన విషయాలేమున్నాయి? గడ్డం కొంచెం పెద్దదిగా ఉంది. మీరు కూడా రోజూ గడ్డం చేసుకోకపోతే మీకు కూడా గడ్డం పెరుగుతుంది. అందులో అసామాన్యమైనదేమిటి? ఇక్కడున్న వారిలో కొందరు అలాంటి ప్రయత్నంలోనే ఉన్నారు. కాబట్టి అందులో ఎలాంటి విశేషమూ లేదు. నాకొక పాత విషయం జ్ఞాపకమొస్తోంది. సంఘ కార్య నిర్మాత గురించిన విషయమది. ఆయన తన తోటి కార్యకర్త

Scanned with CamScanner

బంధువులతో ఇలా అన్నారు. ''సర్ సంఘచాలక్ బాధ్యత నిర్వహించడానికి ఇతరులనెవరినైనా తయారు చేయండి. అలాంటివారికి ఈ బాధ్యతనప్పగించి ఒక సాధారణ స్వయంసేవక్'గా నేను పనిచేస్తాను. సాధారణ స్వయంసేవక్ ఎలా ఉండాలి అనే విషయంలో వారికి కొన్ని అభిప్రాయాలు, ఆశయాకాంక్షలు ఉన్నాయి. వాని కనుగుణంగా తాను పనిచేస్తూ తోటి కార్యకర్తలకు ఒక ఉదాహరణను చూపించాలనుకున్నారు. అంటే వారు సాధారణ స్వయంసేవక్'గా ఉండాలనుకున్నారు. కాని పరిస్థితులు మాత్రం వారిని అలా ఉండనీయలేదు. కనుక సంఘంలో ప్రముఖ వ్యక్తిగా ఉండి పనిచేయాల్సి వచ్చింది. 'వారి మనస్సుల్లో ఇలాంటి కోరిక ఏమిటో? ఇలాంటి ఆలోచనలు ఎందుకు చేశారో? మన సంస్థలో 'సాధారణ స్వయంసేవక్' కావటమే అత్యంత గౌరవప్రదమైందిగా భావించటమే ఏకైక కారణం. దేశమంతటా వేర్వేరు సమయాల్లో పర్యటిస్తున్నప్పుడు సమాజంలో చాలా మంది నన్ను 'మీ జీవితంలో మీకు అత్యంత గర్వం కల్గించే విషయం ఏమిటి' అనడిగితే 'నేను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయంసేవక్'ను అని చెబుతాను. దీనికి మించిన గర్వం కల్గించే విషయం మరొకటి లేదు. అవును, కొంచెం చదువుకున్నాను, ఏవో డిగ్రీలు పొందాను, కొందరికి చదువు చెప్పాను. ఎక్కడెక్కడికో వెళ్ళి ఉపన్యాసాలిస్తుంటాను, కొందరు వచ్చి పూలమాలలు వేస్తుంటారు. కొందరు సాష్టాంగ దండ ప్రణామాలు చేస్తుంటారు. నా ఆకారం, వేషం చూసి చాలా మంది నాకు నమస్కారం చేస్తుంటారు. ఇలాంటి వాటివల్ల నాకు గౌరవం అన్పించదు. నాతో పెద్దపెద్ద వాళ్ళు కలుస్తుంటారు. ఆధ్యాత్మిక రంగంలోని శ్రేష్ఠులైన సాధుపురుషులు కూడా కలుస్తుంటారు. విభిన్న రకాల సమస్యలు ప్రస్తావిస్తుంటారు. పరిష్కారం సూచించమంటారు. ఇవన్నీ మనస్సులో ఒక రకమైన అభిమానాన్ని రేకెత్తిస్తాయి. అయితే ఈ విషయాలేవీ నాలో గర్వాన్ని కల్గించలేకపోయాయి. గర్వం కల్గించే విషయం



ఏదైనా ఉన్నదనుకుంటే అది కేవలం 'ఈశ్వరుడి కటాక్షం ద్వారా నేను సంఘ స్వయంసేవకుణ్ణి కావడం' మాత్రమే.

## కార్యవ్యవస్థ

స్వయంసేవక్ కావడం కంటే గర్వం కల్గించే, గౌరవం కల్గించే విషయం మనకు మరొకటి లేదని దీని అర్థం. ఇక్కడున్న వారిలో సర్‌సంఘచాలక్‌నుండి గటనాయక్ వరకు అన్ని రకాల అధికారులున్నారు. మరి వారి సంగతేమిటి? అని మీకు అన్పించవచ్చు. అది మన కార్యంలో ఒక వ్యవస్థ మాత్రమే. ఎందుకంటే ఏదైనా ఒక సంస్థ, వ్యవస్థ అనేది లేకుండా నడవలేదు. మనం ఒక సంస్థను నడపాలనుకుంటున్నాము. కాబట్టి ఆ వ్యవస్థకు సంబంధించిన వారిగా మనపై ఒక్కొక్క బాధ్యత అప్పగించబడింది. అంటే ఆ బాధ్యతకు చెందిన భారాన్ని మోస్తున్న వ్యక్తి ఒక స్వయంసేవక్ అని అర్థం. అయినా మన జీవితంలో అత్యంత విశిష్టమైన విషయం ఏమిటంటే ''వ్యవస్థ దృష్ట్యా నాకు బాధ్యత ఇచ్చినా నేను స్వయంసేవకుణ్ణి'' అనేది మాత్రమే గర్వించదగిన విషయం.

ఎప్పుడైతే మనం 'నేను సాధారణ స్వయంసేవక్‌ను' అని చెబుతున్నామో, ఈ బాధ్యత విశిష్టత గురించి మన హృదయంలో పదిలపరచుకోవాలి. ఈ బాధ్యత చాలా పెద్దది. సమాజం కూడా మనవైపు చూస్తూ ఉంటుంది. అదీ మనల్ని, ఒక స్వయంసేవక్ రూపంలోనే చూస్తూ ఉంటుంది. సమాజం మనపట్ల అనేక ఆశలు పెట్టుకొనివుంది. మనం వాటిని పూరిస్తూ, ఇంకా ప్రామాణికంగా ఉండాలనిపిస్తుంది.

## శాఖ ఎలా ఉండాలి?

సాధారణంగా మనం ఏ ఏ విషయాలపట్ల శ్రద్ధ వహించాలి?

Scanned with CamScanner

మొట్టమొదట మనం సంఘశాఖ గురించి ఆలోచిద్దాం. మన శాఖ ఎలా ఉండాలి? -

1. శాఖ ప్రతిరోజూ జరగాలి.

2. అది నిర్ణీత సమయంలో జరగాలి.

3. శాఖలో రకరకాల కార్యక్రమాలుండాలి

4. స్వయంసేవకులందరి మధ్య పరస్పరం సంబంధాలు, స్నేహం, ప్రేమ, స్వచ్ఛమైన వాతావరణం వుండాలి. భావాలను పంచుకోవటం, చర్చించడం ద్వారా అంతఃకరణంలో ధ్యేయ సాక్షాత్కారం, రోజురోజుకు మరింత స్పష్టంగా సుదృఢం కావడం అనే కోరిక, ప్రేరణ ఉండాలి.

6. సామూహికంగా నిత్యమూ మన ప్రార్థన ఉచ్చరించడం. గంభీరంగాను, శ్రద్ధతోను, అర్థాన్ని మననం చేసుకుంటూ చేయడం.

7. పరమ పవిత్ర ప్రతీక అయిన భగవాధ్వజానికి, మనమందరం కలిసి (వినయంతో) ప్రణామ్ చేయడం.

8. 'శాఖా వికిర' అనంతరం కూర్చొని మాట్లాడుకోవడం, శాఖకు ఎవరు వచ్చారు, ఎవరు రాలేదు అనే విషయాలు కనుక్కోవడం.

ఇలాంటి విషయాలు మన దైనందిన శాఖ విషయంలో ప్రతిరోజూ చేయాల్సిన విషయాలు.

## మనమేం చేయాలి?

1. శాఖ నియమితంగా ఏ సమయానికి ప్రారంభమవుతుందో, ఆ సమయానికి తగినంత ముందుగా మన ఇంటి నుండి లేదా మనమున్న



చోటినుండి బయల్దేరి శాఖా సమయానికి ముందే (కనీసం 2 నిమిషాల ముందు) సంఘస్థాన్‌లో ఉండాలి.

ఎవరో మనలను పిలవడానికి వస్తారులే అనే భావనతో వారికోసం ఎదురుచూడనవసరంలేదు. అలా పిలవడానికి వచ్చేవారు వారి పని వారు చేస్తారు. అయితే వారికోసం మనం మన ఇంట్లో కూర్చొని ఎదురు చూడాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

2. నేను సంఘటనా కార్యం చేసేవాడిని. - ఒంటిపక్షినికాదు అనే ఆలోచన వుండాలి. కాబట్టి శాఖ కొరకు కొంత సమయం ముందే బయల్దేరి, చుట్టుప్రక్కల గల స్వయంసేవకులను పిలుచుకొని మనతోబాటు వారిని ఎందుకు తీసుకురాకూడదు? ఇది మామూలు స్నేహంతో చేయవచ్చు. ఇందులో బాధ్యత గురించిన ప్రశ్నేముంది? గటనాయక్ లేదా గణశిక్షక్ కావాల్సిన అవసరమేమున్నది? మనం చేస్తున్న మంచి పనికి మన స్నేహితులను కూడా తీసుకెళ్తున్నామంతే. మన ఇంటి చుట్టుప్రక్కలా లేదా శాఖకు వెళ్ళేమార్గంలో గల వారిని పిలుచుకొని, ఆడుతూ పాడుతూ ఆనందంతో సంఘస్థాన్‌కు చేరాలి. ఇదంతా మనం సహజంగా చేయాలి.

3. సంఘస్థాన్‌లో అన్ని కార్యక్రమాలు అనుశాసనాయుతంగా, నియమానుసారంగా, మనస్సుపెట్టి చేయాలి. అవి కష్టంగా ఉన్నా వెనుకంజ వేయరాదు. కష్టపడడం అలవాటు చేసుకొని పెద్ద పెద్ద పనులు చేసే శక్తి పెంచుకోవాలి. అందుకోసం ప్రయత్న పూర్వకంగా చేయాలి. ఈ కార్యక్రమాలవల్ల మనలో నిర్భయత్వము, ఆత్మవిశ్వాసము, పరాక్రమాలు ఉద్భవించి ఒకే అనుశాసనంలో నడిపించి, ఒక మహత్తర శక్తి యొక్క అంగాలమనే భావన నిరంతరమూ కలుగుతుంది. కనుక ఈ కార్యక్రమాలను మనం బాగా అభ్యాసం చేయాలి.

Scanned with CamScanner

4. ప్రార్థన, ధ్వజ ప్రణామ్, ధ్వజావతరణం తర్వాత 'వికిర' చెప్పిన తర్వాత త్వరత్వరగా ఇంటికి వెళ్ళాలనే కోరిక ఎందుకు? అది రాకూడదు. ఇంటికి వెళ్లాలనో లేదా ఎక్కడైనా తిరగడానికి వెళ్ళాలనో కోరికలు కలిగాయంటే మనం శాఖకు అయిష్టంగా వచ్చినట్లు అభిప్రాయం కలుగుతుంది. మనం ఎవరి ఒత్తిడివల్లా శాఖకు రావటం లేదు. అలా రావాల్సిన అవసరం కూడా లేదు. హృదయ పూర్వకంగా రావాలనే కోరుకోబడుతుంది. అలాంటపుడు ఇక్కడినుండి పారిపోవాలనే కోరిక ఏమిటి? మరికొంతసేపు ఇక్కడ. కూర్చుందాం అన్పించాలి. కూర్చొని కొన్ని విషయాలు మాట్లాడుకోవాలి.

1. ఎవరెవరు రాలేదు? - శాఖకు వచ్చేవారిలో ఏ స్వయంసేవక్ వచ్చారు. ఎవరు రాలేదు. దీనికి సంబంధించి పూర్తిగా తెలుసుకోవాలి. ఎవ్వరైతే రాలేదో, వారెందుకు రాలేదో కనుక్కోవాలి. ఇది ప్రతి నిత్యమూ జరగాలి.

2. ధ్యేయ స్మరణ - ప్రతి నిత్యమూ మన ధ్యేయాన్ని స్మరించుకోవాలి. హిమాలయాల నుండి దక్షిణాన హిందూ మహా సముద్రం వరకు అనేక పవిత్ర స్థలాలున్నాయి. వాటిని స్మరించుకోవాలి. ప్రతి చారిత్రక స్థలానికి ఏదో ఒక మహాపురుషుడితో కొంతలో కొంతైనా సంబంధం ఉంటుంది. దాన్ని స్మరించుకోవాలి. ఆ మహాపురుషులలో ఉన్న సుగుణాలను అందరూ కలసి స్మరించుకొని, అలాంటి గుణాలు మనలో ఉన్నాయా లేదా అని ఆలోచించండి. మనలో అలాంటి గుణాలు వికసించడానికి మనం ప్రయత్నిస్తున్నామా, లేదా? మనం కేవలం శివాజీ పేరును మాత్రమే స్మరిస్తున్నామా? ఈరోజుల్లో శివాజీ పేరును ప్రస్తావించేవారు చాలా మంది కన్పిస్తున్నారు. అయితే ఆయనలోని గుణాలు మనలో కూడా రావాలి. శివాజీ అనగానే మొత్తం భారతదేశమంతటా స్వాతంత్ర్య సూర్యోదయంతోపాటు,



హిందువుల రాజ్యం, ధర్మాధిష్ఠితమైన పవిత్ర రాజ్యస్థాపన కోసం పరాక్రమించిన అసామాన్యుడైన మహావీరుడు, నీతిమంతుడు, చతురుడైన రాజనీతిజ్ఞుడు, అత్యంత విశుద్ధమైన జాతీయ శీలముగల ఒక మహా వ్యక్తిత్వం మన కళ్ళెదుట కన్పించాలి. ఆయనలోని సుగుణాలు మనలోనూ రావాలి. ఆ విధంగా ఒక్కొక్క మహాపురుషుడిని గురించి ఆలోచిస్తూ మనలో గుణవికాసం కోసం ఎంత ప్రయత్నం చేస్తున్నామో ఆలోచించాలి. మనలోని అవగుణాలను తొలగించుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేస్తున్నాం? ఈ ఆలోచనను ఒంటరిగాను, సామూహికంగాను చేయాలి.

5. ఎవ్వరైతే శాఖకు రాలేదో, వారు ఎందుకు రాలేదో తెలుసుకోవడం కోసం అందరి వద్దకూ వెళ్ళాలి. చిన్నచిన్న జట్లుగా వెళ్ళవచ్చు. వారితో కలిసి, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని తొలగించే ప్రయత్నం చేయాలి. ఏ ఇబ్బందులూ లేకపోయినా అకారణంగా శాఖకు రాకపోయి ఉంటే అది సరైందికాదని సరళమైన, మృదుభాషలో తెలియజెప్పాలి. తర్వాతి రోజు నుండి అతడు ఉపస్థితి అయ్యేట్లుగా ఆలోచన అతనిలో రేకెత్తించాలి.

ఇది ప్రతి నిత్యమూ మనం చేయాల్సిన కనీస పని. 'సాధారణ స్వయంసేవక్'గా మనం ఇంత మాత్రం తప్పనిసరిగా చేయాలి. ఇంతేకాకుండా మనం చేయాల్సిన పనులు మరికొన్ని ఉన్నాయి.

## ఇరుగు పొరుగు వారి పట్ల మన బాధ్యత

మనం నివసిస్తున్నచోట మన చుట్టుప్రక్కల అనేక మంది ప్రజలు నివసిస్తుంటారు. అంటే మనం ఒకరికొకరం ఇరుగుపొరుగు వారమన్నమాట. కాబట్టి ఇరుగుపొరుగు వారి జీవితాలు ఎలా నడుస్తున్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. వారి ఇబ్బందులు, కష్టాలు ఏమిటో

Scanned with CamScanner

తెలుసుకొని మనం వారికి సహకరించడం ఇరుగు పొరుగువారిగా మన ధర్మం. చుట్టుప్రక్కల ఏదైనా గొడవ జరిగితే మనం తలుపులు బిగించుకొని ఇంట్లో కూర్చోవడం ఇరుగుపొరుగువారిపట్ల మన బాధ్యత అన్పించుకోదు. ఇరుగుపొరుగు వారిలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే అది వాళ్ళ ఖర్మ అనుకోవడం సరైందికాదు. అందులో మానవత్వం అనేది ఉండదు. ఇరుగుపొరుగు వారిపట్ల మన బాధ్యత గుర్తుంచుకోవాలంటే ఇంటింటికీ వెళ్ళడం, అందరినీ కలవడం, మాట్లాడ్డం, అందరితో ఆత్మీయత, స్నేహం సత్సంబంధాలు కల్గి ఉండాలి. అక్కడి వారందరి హృదయాల్లో ఈ వ్యక్తి విశ్వాసపాత్రుడు, మన పట్ల ప్రేమ ఉంది. మనకు సరైన మిత్రుడు, మనకే ఆపద వచ్చినా సహాయపడ్తాడు అనే భావన కల్గించ గల్గాలి. ప్రతివారి హృదయంలో మనం విశ్వాసం నింపగల్గాలి. ఈ విశ్వాసబలం కారణంగా ఇరుగుపొరుగు వారితో కలిసి ఒక పెద్ద కుటుంబంగా రూపొందే ప్రయత్నం మనం చేయాలి. ఎప్పుడైతే మన ఇరుగుపొరుగువారిలో ఇలాంటి ఆత్మీయత, స్నేహం, విశ్వాస వాతావరణం నెలకొల్పుకుంటామో, అప్పుడు వారిలో నుండి సంఘకార్యంకోసం స్వయంసేవకులను సంపాదించుకోగల్గుతాము.

## మేధావి తనం అక్కరలేదు.

ఈరోజుల్లో అందరూ నేను మేధావిని అని అనుకుంటుంటారు. తన తెలివితేటల కారణంగా ఇతరులకు సంఘకార్యం గురించి సరిగా వివరించి, అర్థం చేయించి వారిని తన వెంట వచ్చేట్లు చేస్తాను అనే భ్రమలో ఉంటారు. మన వద్ద మేధస్సు ఉన్నా, ఇతరులతో వాదప్రతివాదాలు చేయగల్గిన సామర్థ్యమున్నా, అది మాత్రమే ఇతరులను మన మాటలు వినేట్లు చేస్తుంది అనుకోవడం నిజంకాదు. కొంత మంది మన వాద ప్రతివాదాల వల్ల నిరుత్తరులు కావచ్చు. పరాజయాన్ని అంగీకరించనూ వచ్చు. అయితే మన సంఘకార్యాన్ని స్వీకరిస్తారనే నమ్మకం మాత్రం లేదు.



ఒక మంచి న్యాయవాది అయిన స్వయంసేవక్ ఉండేవాడు. అతడి మనస్సులో సంఘం పట్ల అనేక సందేహాలున్నాయని, మిమ్మల్ని కలవడానికి, మీతో మాట్లాడటానికి ఇష్టపడుతున్నాడని మరో మిత్రుడు నాకు చెప్పారు. ఆ న్యాయవాది అయిన స్వయంసేవక్ నాకు పాత పరిచయస్థుడే. కొన్నాళ్ళపాటు శాఖకు వచ్చారు కూడా. కాబట్టి నేనే అతడి ఇంటికి వెళ్ళాను. మీ మనస్సులో ఏముందో చెప్పమన్నాను. ఆరోజు అతడితో దాదాపు రెండున్నర గంటలసేపు మాట్లాడాను. అంతసేపు మాట్లాడాల్సిన అవసరంలేదు కానీ ఆ సమయంలో సంఘకార్యం ఇంత విస్తృతంగాలేదు. అదీగాక నేడున్నన్ని సమస్యలుకూడా ఆనాడులేవు. కాబట్టే నాకు అంత సమయం లభించింది. రెండు గంటలపాటు అతడికున్న సందేహాలను తీర్చడానికి నేను ప్రయత్నించాను. ప్రతిసారీ అతడు 'అదిసరే, అయితే గురూజీ' అంటూ మళ్ళీమళ్ళీ అదే విషయం గురించి అడిగేవాడు. నేను అదే విషయం గురించి అతడికి అర్థం అయ్యేట్లు చెప్పబోయాను. 'మీరు చెప్పేది సరైందే, కానీ గురూజీ ... ? అనే వాడాయన. నేను అతనితో 'అరే, నీదగ్గర 'అదిసరే' అనేవి ఎన్ని వున్నాయి ? నేనొక్కొక్క దానిని తీరుస్తూ పోతుంటే మరికొత్త 'అదిసరే' పుట్టుకొస్తోంది. ఏమిటి సంగతి ? అన్నాను. అంటే అతడికి అర్థం చేయించడం సాధ్యం కాలేదన్న మాట. ఈ మేధస్సు పరంగా అతనిలోని సందేహాలు తీరిపోయాయి. కానీ 'సంఘకార్యం మనమూ చేయవచ్చు అనే ఆలోచన' అతనిలో కల్గించలేక పోయాను. కాబట్టి మన మేధస్సు మనకు ప్రమాణం కాదు. మేధస్సుకు కొన్ని పరిధులున్నాయి. వాటిని దాటి ముందుకు పోలేదు. అంతకంటే ఏమి చేయగలం?

మరి ప్రజలు మన మాటలు ఎలా నమ్ముతారు. గ్రహించగల్గుతారు? వాటికి కొన్ని కారణాలున్నాయి. 1. పరమాత్ముడు తమను సంఘకార్యం

Scanned with CamScanner

కోసమే నియమించాడని కొందరు భావిస్తారు. వారి వద్దకు మనం వెళ్ళి శాఖ నడపమని గానీ, సంఘకార్యం చేయమని గానీ చెప్పగానే, వారి పూర్వజన్మ సంస్కారాలు జాగృతమై, వెంటనే మనకు సహకరిస్తారు. వారికి నచ్చజెప్పాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారు చాలా మంది ఉంటారు. ఇది ఒక కారణం అవుతుంది. 2. కొందరు స్వంతంగా ఆలోచించి, దేశపరిస్థితులను గమనించి, సంఘకార్యం తప్ప దీనికి మార్గాంతరం లేదని భావించి కర్తవ్య బుద్ధితో సంఘకార్యం చేయడానికి ముందుకొస్తారు. 3. కొందరు స్నేహం, స్నేహితులు కావాలని కోరుకుంటారు. సంఘం ద్వారా అది లభిస్తుంది. అందువల్ల వస్తారు.

## స్వార్థం పనికిరాదు

కొందరు తమ స్వార్థం కోసం కూడా వస్తుంటారు. అలా వచ్చిన ఒక వకీలు గురించి చెబుతాను. అతను ఒకసారి శాఖలో కన్పించాడు. నేను కూడా వకీలును అయిన కారణంగా అతని గురించి తెలుసు. కాబట్టి అతనితో 'మీరు ఈ రోజు శాఖలో కన్పిస్తున్నారు. ఏమి విశేషం? అన్నాను. ఆయన అన్నారు 'అవును. సంఘానికి వెళ్ళాలని అన్పించింది' అన్నాడు. అలా ఎందుకన్పించింది? అని నేను అన్నాను. 'ఏమీలేదు. సంఘకార్యం మంచిది' అన్నాడాయన. ఇంత హఠాత్తుగా ఇలా అతనికి ఎలా అన్పించిందా అనుకున్నాను. కాబట్టి అసలు సంగతేమిటో కనుక్కోవాలనుకున్నాను. దాంతో అతడిని అనేక ప్రశ్నలు వేసి విషయం రాబట్టాను. అర్థమయ్యిందేమిటంటే నాగపూర్‌లో వకీలు వృత్తి చేసే స్వయంసేవకుల కోసం ఒక యోజన చేయబడింది. నాగపూర్ తాలూకాలో, జిల్లాలో సంఘశాఖలు ప్రారంభించే బాధ్యత అప్పగించబడింది. వారంలో శనివారం లేదా ఆదివారం వెళ్ళడం, అక్కడ ఏం చేశారనే విషయం మంగళవారం రాత్రి



జరిగే బైఠక్‌లో నివేదిక ఇచ్చి, రాబోయే వారం ఏంచేయాలో యోజన చేయటం జరిగేది. అతనికి ఈ విషయం తెలిసింది. ఈ పనివల్ల జిల్లా అంతటా పరిచయాలేర్పడతాయనే ఆలోచన వచ్చింది. జిల్లా కేంద్ర న్యాయస్థానంలో కొందరికైనా పనులు ఉంటాయి. అలా పనులున్న వాళ్ళు తమకు పరిచయమున్న వకీలు దగ్గరకే వస్తారు. మనంకూడా వీళ్ళలో దూరితే మన దగ్గరకు కూడా ప్రజలు వస్తారు. వ్యాపారం జరుగుతుంది. ఈ విధమైన వృత్తిపరమైన స్వార్థంవల్లనే అతడు సంఘశాఖకు రావడం ప్రారంభించాడన్నమాట. అది అర్థమైన తర్వాత మాటల్లోనే అన్ని విషయాలు రాబట్టే ప్రయత్నం చేస్తే అతను 'జిల్లాలోని ప్రజలంతా వారి పనుల మీద నాగపూర్‌కు వస్తుంటారు. వారితో పరిచయం పెంచుకుంటే వారు నాదగ్గరకు వస్తారు. నా వృత్తి బాగా జరుగుతుంది' అన్నాడు. 'మీరు పొరపాటు ఆలోచన చేశారు' అన్నాను. 'పొరపాటు ఆలోచన ఏమిటి' అన్నాడతను. 'మీరు స్వయంసేవక్ కాబట్టి, మీదగ్గరికి వచ్చి పనిపూర్తిచేసుకుని, మనవాడనే ఉద్దేశ్యంతో మీకు శుల్కం (Fee) ఇవ్వరు' అన్నాను. ఈ మాట వినగానే 'నిజంగా అలాగే జరుగుతుందా? అనడిగాడు. 'నా స్వీయ ఉదాహరణనే తీసుకోండి' అన్నాను. అది గమనించిన అతడు ఇక్కడ లాభం లేదని భావించాడు. మరుసటి రోజునుండి శాఖకు రావటం మానేశాడు.

## 'వాద ప్రతివాదాలు అవసరంలేదు'

కాబట్టి ఇలాంటి అనేక కారణాలవల్ల వ్యక్తులు శాఖకు వస్తుంటారు. కాబట్టి మనంచేసే వాద ప్రతివాదాలవల్ల చర్చించి తమ పరాజయాన్ని అంగీకరించి 'నేను శాఖకు వస్తాను' అనే పరిస్థితి ఏమీ ఉండదు. మనం కేవలం తెలివిని ఉపయోగించి, ఇతరులకంటే తెలివిగలవాడిగా కన్పించడం ఎవరికి నచ్చుతుంది? అతడు నాకంటే ఎక్కువ తెలివితేటలున్నవాడు. నాకు అంత

Scanned with CamScanner

తెలివితేటలు లేవు అని ఎవరూ ఒప్పుకోరు. ఒక వేళ ఒప్పుకున్నా ''నాకు అవమానం జరిగింది కాబట్టి ఇతనితో దూరంగా ఉంటాను'' అని దూరమవుతాడు. నాకు ఇలాంటి అనుభవమొకటి ఉంది.

నాకొక స్నేహితుడుండే వాడు. చదువులో విషయం వేరైనా ఒకే తరగతిలో ఉండేవాళ్ళం. అతడికి వాదించడమంటే చాలా ఆనందం. చాలా చదివాడు, అధ్యయనం చేశాడు కాబట్టి వాదప్రతివాదాలు చేయడానికి ఉత్సాహం చూపేవాడు. నాలుగైదుసార్లు జరిగిన వాద ప్రతివాదాల్లో అతడు నిరుత్తరుడయ్యాడు. దారిలో స్నేహితులంతా నువ్వు గొప్ప మేధావివి గదా! అయినా తర్కించడం ఎందుకు ఆపుతున్నావు? అన్నారు. అతడికి జరిగిన అవహేళన కారణంగా నా ఎదురుగా రావటానికి కూడా జంకు ఏర్పడింది. ఎక్కడైనా ఎదురైతే ఏదో ఒక సందులోకి వెళ్ళి తప్పించుకుపోయేవాడు. నాలుగైదుసార్లు అలా జరగటం చూశాను. ఒకరోజు ఒక సందులోకి వెళ్ళడం చూసినేను పరుగెత్తి అతణ్ణి పట్టుకొని 'ఎక్కడికి పారిపోతున్నావు' అనడిగాను. 'నేను చెప్పను. ఎందుకంటే నువ్వు అందరిలో నన్ను ఏడిపిస్తావు. నీ వెంట ఏడవడానికి, అవమానం పొందడానికి మాట్లాడటం ఎందుకు? అన్నాడు. ''అరే,నీకు వాద ప్రతివాదాలు చేయడంలో ఉత్సాహం ఉంది. కానీ నాకు ఆ ఉత్సాహం లేకపోయినా నీ కోరిక మేరకే నీతో వాదించాను. అందువల్ల నువ్వు బాధ పడితే నేనేమి చేయగలను. సరే. ఇకపై మనం వాదప్రతివాదాల్లో పాల్గొనరాదని నిర్ణయించుకుందాం. వాద ప్రతివాదాల కోసం మన స్నేహాన్ని పాడుచేసుకుంటామా? స్నేహం విశిష్టమైంది. అంతేగానీ వాద ప్రతివాదాలు కాదు'' అన్నాను. ఈ విధంగా అతడికి అర్థమయ్యేట్లు చెప్పి అతడితో వాద ప్రతివాదాలు చేయడం మానేశాను. ఆరోజునుండి వాదవివాదాల వల్ల మనుష్యులు విడిపోతారు, దూరమవులారు గాని దగ్గరకు రారు. అనే విషయం మనస్సులో బలపడింది.



## శుద్ధప్రేమ ఆధారం

వాద ప్రతివాదాలలో మేధస్సును ఉపయోగించడం తప్పనిసరి. అలా చేస్తే జరిగే ఉపకారం కంటే అపకారం ఎక్కువ. మరైతే వ్యక్తులు మన దగ్గరకు ఎలా వస్తారు. మనం వారికి సంఘకార్యం గురించి అర్థం చేయించే పరిస్థితి ఎలా సాధ్యం? దానికోసం మొదట ఇద్దరి (మనము, ఎదుటివ్యక్తి) అంతఃకరణంలో ఏకాత్మతా భావన ఏర్పడాలి. ఇద్దరూ వేర్వేరు శరీరాలే అయినా, ఒకే ఆత్మ, ఒకే హృదయం అనే స్థితి ఏర్పడాలి. ఈ స్థితి ఏర్పడిన తర్వాతే మన హృదయంలోని ధ్యేయనిష్ఠ, అతడి హృదయంలోకి చొచ్చుకుపోతుంది. ఈవిధమైన విశుద్ధమైన ప్రేమద్వారా మనం, ఒక్కొక్క వ్యక్తిని మన ధ్యేయం పట్ల ఉపాసకులుగా, భక్తులుగా మార్చి మన వారిగా చేసుకోవాలి.

కాబట్టి మనం మన నడవడిని చాలా జాగ్రత్తగా, వివేకంతో నిర్మించుకోవాలి. ఇరుగుపొరుగు వారితో సరైన వ్యవహారం, వారి జీవితంలో తాదాత్మ్యత, వారి సుఖదుఃఖాలను తెలుసుకుంటూ సుఖాలు పెరగడానికి, దుఃఖాలు నివారించడానికి ప్రయత్నిస్తూ అందరినీ మనవారిగా చేసుకునే ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో ఎలాంటి అలసటను పొందవద్దు. ఇది దృష్టిలో ఉంచుకోవాలి. ఇందులో మరో విషయం ఉంది. కేవలం ఇరుగుపొరుగు వారితోనేకాదు. మనం ఎక్కడ పనిచేస్తుంటే, అక్కడ మనకు పరిచయమైన వారితో, మనతోటి విద్యార్థులతో, మనక్రింద పనిచేసే ఉద్యోగులతో, మనపై అధికారులతో, ఉద్యోగం, వృత్తిరీత్యా మన వద్దకొచ్చే వివిధ రకాల ప్రజలతో సరైన సంబంధాలు కల్గి ఉండాలి. అందరి అంతఃకరణాల్లో మనపట్ల శ్రద్ధ, ఆదరణ, ఆత్మీయత పెరగాలి. మనమంతా ఒకటే అనే భావన పెరగాలి. ఈ ఆత్మీయత వల్లనే మన హృదయంలో సంఘం

Scanned with CamScanner

పట్టగం దృఢ విశ్వాసం, వారి హృదయాలలో కూడా కల్గుతుంది. దీనికోసం ప్రయత్న పూర్వకంగా మనం దృష్టి కేంద్రీకరించాలి.

## విశ్వసనీయత

ఈ పనులన్నీ చేయటం 'సామాన్య స్వయంసేవక్'గా మన కర్తవ్యం. అందుకోసం, 'అసామాన్యుడవు' కావాల్సిన అవసరంలేదు. ఇది ప్రతి ఒక్క స్వయంసేవక్ పని. దీన్ని చేయటం వల్లనే మనం సంఘకార్యాభివృద్ధి చేసేవారమవుతాము. ఇవన్నీ చేయడానికి అవసరమైన విషయమేమిటి?

1. మనం ప్రజలకు విశ్వాసపాత్రులం కావాలి. మరియు

2. వారికోసం మనం కష్టపడటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. అదికూడా స్వచ్ఛగా, అంతఃస్ఫూర్తిద్వారా. కేవలం ఇదేదో పని అనే భావనతోకాక వాస్తవమైన విశుద్ధ పరస్పర ఆత్మీయతాబంధంతో ఆ పని చేయాలి.

3. కనీసం ఈ రెండు విషయాలను కల్గి ఉండటమేగాక, ఎంత మనస్ఫూర్తిగానైతే సంఘ కార్యంపట్ల ప్రేమను జాగృతం చేయాలను కుంటున్నామో, ఆ 'సంఘకార్యంలో' మన ఆచరణ, అపేక్షించబడిన పద్ధతిలో ఎలాంటి దోషాలు లేకుండా ఉండటం, అనే మూడవ విషయంకూడా అవసరం. లేకపోతే ఇతరులను శాఖకు రమ్మనమని, మనం మాత్రం శాఖకు వెళ్ళకుండా సినిమాకు వెళ్తాం. అలాంటప్పుడు ఎవరు వస్తారు? మన మాటలను ఎవరు వింటారు? మన ద్వారా పని జరగదు. అంతేకాక మన కర్తృత్వశక్తి కూడా ప్రకటించబడదు. మరి నిజంగా మనం మనస్ఫూర్తిగా పనిచేస్తున్నామా? అపేక్షించబడిన విధంగా పనిచేస్తున్నామా? మనం ఏవో చిన్నచిన్న కారణాలవల్ల శాఖమాని, బైటిక కార్యాన్ని చేయడంలో



బద్ధకిస్తూ ఢీలాపడితే మనమాటెవరు పాటిస్తారు? కాబట్టి స్వీయ వ్యవహారం ద్వారా ఇతరులతో మాట్లాడితే - వారే మీ వ్యవహారం ఏమిటో మాకు తెలుసు అంటారు. మీరు చెప్పే కబుర్లు ఏమిటో మాకు తెలుసు" అంటారు. అప్పుడు మనం నిరుత్తరులమైపోతాము. కాబట్టి మన ఆచరణ సంపూర్ణదోషరహితంగా ఉండాలి. ఇది అత్యంత ప్రముఖమైన విషయం.

కాబట్టి ఈ దృష్టితో మనమంతా ఎవరికి వారే, ఇతరుల విశ్వాసానికి పాత్రులమేనా అనే విషయం ఆలోచించుకోవాలి. విశ్వాసపాత్రులంకావాలంటే ఏం చేయాలి? మన జీవనశైలి స్వచ్ఛత కల్గి ఉండాలి. ఎవరిలోనైతే అస్వచ్ఛత, అపవిత్రత, నిష్ఠలేకపోవడం లాంటి ప్రవృత్తులుంటాయో, వారిపై ఎవరికీ విశ్వాసం ఉండదు. కాబట్టి మన జీవనాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలి. అంటే కడిగిన ముత్యంలాగా అన్నమాట. సమాజంలోని ప్రతి వ్యక్తికి, ప్రతి స్వయంసేవక్‌పట్ల పవిత్రమైన, శీలవంతుడైన వ్యక్తి అనే భావన ఉండాలి. ప్రత్యక్షంగా అది అనుభవంలోకి రావాలి. మన ఎదుట ఎంత పెద్ద పెద్ద ఆదర్శాలున్నాయో అలా స్వయంసేవకులు శీలవంతులు కావాలి.

## స్వచ్ఛమైన సౌశీల్యము

సంఘకార్య నిర్మాత ఆదర్శం మన ఎదుట ఉంది. ఆయన ఎంతో స్వచ్ఛమైన శీలం కలవాడు. పరమ పూజనీయ డాక్టర్‌జీ కాలంలో జరిగిన ఎన్నికలప్పటి విషయం. ఆయనకు ఇద్దరు పాత సహచరులుండేవారు. వారిద్దరూ వేర్వేరు రాజకీయ పార్టీల్లో ఉన్న కారణంగా, ఒకరిపై మరొకరు పోటీ చేశారు. వారిద్దరిలో ఒకరితో డాక్టర్జీకి ఆత్మీయతాపూర్వక సంబంధముండేది. కాబట్టి అతనికి ఎన్నికల్లో సహకరించాలనే భావనతో డాక్టర్జీ కాస్త తీవ్రంగానే పనిచేసే ప్రయత్నం ప్రారంభించారు. రెండవ వ్యక్తి

మంచి ఉపన్యాసకుడు. అతడు మాట్లాడే తీరుకు వేలాది మంది ఆయన గంభీర ఉపన్యాసం వినడానికి వచ్చేవారు. చాలా జాగ్రత్తగా లెక్కపెట్టి విమర్శలు చేయడంలో ఆయన దిట్ట. విమర్శలు వినడానికి ఈరోజుల్లో ప్రజలు అలవాటుపడ్డారు. ఆయనకు వ్యతిరేకంగా పోటీచేస్తున్న వారిని, వారిని సమర్థిస్తున్నవారిని, వారివారి తప్పుల గురించి విమర్శలు గుప్పించడంలో దిట్ట. ఆయన ఉపన్యాసంలో ''తన ప్రత్యర్థి నగరంలో ఎక్కడా సభ నిర్వహించలేని స్థితిని నిర్మాణం చేస్తాను'' అని చెప్పేవాడు. అలాగే చేసేవాడు కూడా. ఎక్కడ ప్రత్యర్థి సభ జరుగబోతోందో, అక్కడ గొడవ జరిపి సభ జరగకుండా చేసేవాడు. డాక్టర్‌జీ స్నేహితుడికి సభ నిర్వహించాలనిపించింది. డాక్టర్జీ అది గమనించి సభ ఏర్పాటు చేయమన్నాడు. సభ ప్రారంభమైంది. సభను భగ్నం చేయడానికి ఆ ప్రత్యర్థి వ్యక్తులు దూసుకొచ్చారు. అక్కడ డాక్టర్‌జీ కుర్చీలో కూర్చొని ఉన్నారు. ఆయన భారీ శరీరాన్ని చూసి గొడవచేయడానికి ఎవరికీ ధైర్యం లేకపోయింది. ఏదైనా గొడవజరిగితే వాళ్ళకు వాళ్ళ తాతలు గుర్తుకొచ్చేవారు. సభ శాంతంగా జరిగింది. తర్వాత ఆ మొదటి అభ్యర్థి 'నేనేం చెప్పగలను? నేనే నా సహాయకులకు ఏమీ గొడవ చేయవద్దని, అరవవద్దని చెప్పాను. అక్కడ ఎవరైతే సవాలుగా నిలబడ్డారో ఆ డాక్టర్‌జీ గురించి చెడుగా చెప్పడానికి నా వద్ద ఏ మాటలులేవు. అంటే డాక్టర్‌జీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడగలరు? బాహ్యాంతరాళాల్లో నిర్మలత్వం, ఉన్నత సౌశీల్యం, విమర్శించడానికి ఎలాంటి దోషాలులేవు. మరి వాళ్ళేం చేయగలరు. అందుకే 'నేనేం చేయగలను' అని అనాల్సి వచ్చింది. 'ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడటానికి అవకాశమేలేదు. ఆయన ఒక్కడి బలంపైనే నా ప్రత్యర్థి గర్జిస్తున్నాడు'' అని అన్నాడు. అది మన ఎదుట ఉన్న ఆదర్శం. ప్రజలకు డాక్టర్‌జీపట్ల ఎలాంటి విశ్వాసముందో తెలుసుకోవడానికి ఇలాంటి ఉదాహరణలు ఎన్నో.



డాక్టర్జీ స్నేహితులొకరికి ఒకసారి డబ్బు అవసరమేర్పడింది. దాంతో ఆయన డాక్టర్జీ వద్దకు వచ్చారు. డాక్టర్జీ దగ్గర అంత డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? నాగపూర్‌లో డాక్టర్‌జీ వైద్యవృత్తి చేస్తున్నారని ఎవరో నాతో అన్నారు. కానీ ఆయన ఆ వృత్తి చేస్తుండగా నేనెప్పుడూ చూడలేదు. ఆయన ఎల్లప్పుడూ తనవద్ద రెండు ఔషధాలు మాత్రం ఉంచుకునేవారు. అవి ఒకటి క్వినైన్ మాత్రలు రెండవది లినిమెంట్ అయోడిన్ వాడేవారు. ఎవరైనా ఆటలాడుతూ క్రిందపడి దెబ్బలు తగిలితే ఆ దెబ్బలను శుభ్రం చేయడానికి అయోడిన్, ఎవరికైనా జ్వరంవస్తే వేసుకోవడానికి క్వినైన్ మాత్రలు ఇచ్చేవారు. స్వయంసేవకులకు ఇచ్చేవారే గానీ వ్యాపారం చేసేవారుకాదు. మరలాంటపుడు ఆయన వద్ద డబ్బెలా ఉంటుంది? అయినా ఆ స్నేహితుడికి, డాక్టర్‌జీ ఏదో విధంగా సమకూరుస్తారనే విశ్వాసంతో వచ్చి అడిగారు. డాక్టర్‌జీ ఆయనను కూర్చోబెట్టి తీసుకొనివస్తానని వెళ్ళారు.

దగ్గరలోగల ధనవంతులైన స్నేహితుల ఇళ్ళకువెళ్ళారు. కానీ వాళ్ళెవరూ దొరకలేదు. దాంతో కాస్త దూరంలో నివసించే కాంగ్రెస్ నాయకుడైన బారిష్టర్ అభ్యంకర్ దగ్గరకు వెళ్ళాడు. ఆసమయంలో ఆయన ఒక మిత్రుడితో మాట్లాడుతున్నాడు. డాక్టర్‌జీని చూడగానే 'రండి, రండి డాక్టర్ హెడ్గేవార్ గారూ! ఏమిటిలా దారితప్పి వచ్చేశారు? అని నవ్వుతూ అడిగారు. డాక్టర్‌జీ 'ఈ సమయంలో కబుర్లకు నాదగ్గర సమయంలేదు. ఒక స్వంత పనిపై వచ్చాను' అన్నారు. ఆయనకు విషయం అర్థమైంది. వెంటనే లోపలికి తీసుకెళ్ళారు. డాక్టర్‌జీ ఆయనతో 'నాకు అయిదు వందల రూపాయలు కావాలి' అన్నారు. వెంటనే ఆయన 'ఏమిటి మీ స్నేహితులంతా చనిపోయారా? అన్నారు. డాక్టర్‌జీ వెంటనే 'ఈ మాటలు తర్వాత చెప్పండి. డబ్బు ఇస్తారా లేదా చెప్పండి. ఇవ్వాలనుకుంటే వెంటనే ఇవ్వండి. లేకపోతే

Scanned with CamScanner

మంచి ఉపన్యాసకుడు. అతడు మాట్లాడే తీరుకు వేలాది మంది ఆయన గంభీర ఉపన్యాసం వినడానికి వచ్చేవారు. చాలా జాగ్రత్తగా లెక్కపెట్టి విమర్శలు చేయడంలో ఆయన దిట్ట. విమర్శలు వినడానికి ఈరోజుల్లో ప్రజలు అలవాటుపడ్డారు. ఆయనకు వ్యతిరేకంగా పోటీచేస్తున్న వారిని, వారిని సమర్థిస్తున్నవారిని, వారివారి తప్పుల గురించి విమర్శలు గుప్పించడంలో దిట్ట. ఆయన ఉపన్యాసంలో ''తన ప్రత్యర్థి నగరంలో ఎక్కడా సభ నిర్వహించలేని స్థితిని నిర్మాణం చేస్తాను'' అని చెప్పేవాడు. అలాగే చేసేవాడు కూడా. ఎక్కడ ప్రత్యర్థి సభ జరుగబోతోందో, అక్కడ గొడవ జరిపి సభ జరగకుండా చేసేవాడు. డాక్టర్‌జీ స్నేహితుడికి సభ నిర్వహించాలనిపించింది. డాక్టర్జీ అది గమనించి సభ ఏర్పాటు చేయమన్నాడు. సభ ప్రారంభమైంది. సభను భగ్నం చేయడానికి ఆ ప్రత్యర్థి వ్యక్తులు దూసుకొచ్చారు. అక్కడ డాక్టర్‌జీ కుర్చీలో కూర్చొని ఉన్నారు. ఆయన భారీ శరీరాన్ని చూసి గొడవచేయడానికి ఎవరికీ ధైర్యం లేకపోయింది. ఏదైనా గొడవజరిగితే వాళ్ళకు వాళ్ళ తాతలు గుర్తుకొచ్చేవారు. సభ శాంతంగా జరిగింది. తర్వాత ఆ మొదటి అభ్యర్థి 'నేనేం చెప్పగలను? నేనే నా సహాయకులకు ఏమీ గొడవ చేయవద్దని, అరవవద్దని చెప్పాను. అక్కడ ఎవరైతే సవాలుగా నిలబడ్డారో ఆ డాక్టర్‌జీ గురించి చెడుగా చెప్పడానికి నా వద్ద ఏ మాటలులేవు. అంటే డాక్టర్‌జీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడగలరు? బాహ్యాంతరాళాల్లో నిర్మలత్వం, ఉన్నత నైతికత్వం, విమర్శించడానికి ఎలాంటి దోషాలులేవు. మరి వాళ్ళేం చేయగలరు. అందుకే 'నేనేం చేయగలను' అని అనాల్సి వచ్చింది. 'ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడటానికి అవకాశమేలేదు. ఆయన ఒక్కడి బలంపైనే నా ప్రత్యర్థి గర్జిస్తున్నాడు'' అని అన్నాడు. అది మన ఎదుట ఉన్న ఆదర్శం. ప్రజలకు డాక్టర్‌జీపట్ల ఎలాంటి విశ్వాసముందో తెలుసుకోవడానికి ఇలాంటి ఉదాహరణలు ఎన్నో.



డాక్టర్జీ స్నేహితులొకరికి ఒకసారి డబ్బు అవసరమేర్పడింది. దాంతో ఆయన డాక్టర్జీ వద్దకు వచ్చారు. డాక్టర్జీ దగ్గర అంత డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? నాగపూర్‌లో డాక్టర్‌జీ వైద్యవృత్తి చేస్తున్నారని ఎవరో నాతో అన్నారు. కానీ ఆయన ఆ వృత్తి చేస్తుండగా నేనెప్పుడూ చూడలేదు. ఆయన ఎల్లప్పుడూ తనవద్ద రెండు ఔషధాలు మాత్రం ఉంచుకునేవారు. అవి ఒకటి క్వినైన్ మాత్రలు రెండవది లినిమెంట్ అయోడిన్ వాడేవారు. ఎవరైనా ఆటలాడుతూ క్రిందపడి దెబ్బలు తగిలితే ఆ దెబ్బలను శుభ్రం చేయడానికి అయోడిన్, ఎవరికైనా జ్వరంవస్తే వేసుకోవడానికి క్వినైన్ మాత్రలు ఇచ్చేవారు. స్వయంసేవకులకు ఇచ్చేవారేగానీ వ్యాపారం చేసేవారుకాదు. మరలాంటపుడు ఆయన వద్ద డబ్బెలా ఉంటుంది? అయినా ఆ స్నేహితుడికి, డాక్టర్‌జీ ఏదో విధంగా సమకూరుస్తారనే విశ్వాసంతో వచ్చి అడిగారు. డాక్టర్‌జీ ఆయనను కూర్చోబెట్టి తీసుకొనివస్తానని వెళ్ళారు.

దగ్గరలోగల ధనవంతులైన స్నేహితుల ఇళ్ళకువెళ్ళారు. కానీ వాళ్ళెవరూ దొరకలేదు. దాంతో కాస్త దూరంలో నివసించే కాంగ్రెస్ నాయకుడైన బారిష్టర్ అభ్యంకర్ దగ్గరకు వెళ్లాడు. ఆసమయంలో ఆయన ఒక మిత్రుడితో మాట్లాడుతున్నాడు. డాక్టర్‌జీని చూడగానే 'రండి, రండి డాక్టర్ హెడ్గేవార్ గారూ! ఏమిటిలా దారితప్పి వచ్చేశారు? అని నవ్వుతూ అడిగారు. డాక్టర్‌జీ 'ఈ సమయంలో కబుర్లకు నాదగ్గర సమయంలేదు. ఒక స్వంత పనిపై వచ్చాను' అన్నారు. ఆయనకు విషయం అర్థమైంది. వెంటనే లోపలికి తీసుకెళ్ళారు. డాక్టర్‌జీ ఆయనతో 'నాకు అయిదు వందల రూపాయలు కావాలి' అన్నారు. వెంటనే ఆయన 'ఏమిటి మీ స్నేహితులంతా చనిపోయారా? అన్నారు. డాక్టర్‌జీ వెంటనే 'ఈ మాటలు తర్వాత చెప్పండి. డబ్బు ఇస్తారా లేదా చెప్పండి. ఇవ్వాలనుకుంటే వెంటనే ఇవ్వండి. లేకపోతే

Scanned with CamScanner

చెప్పండి. నేను మరోచోటికి వెళ్తాను అన్నారు. బారిష్టర్ అభ్యంకర్ 'కోప్పడకండి. మీరొచ్చి అయిదువందల రూపాయలు అడిగితే నేను ఇవ్వకపోవడమా? అలాగైతే ఈ డబ్బు సంపాదించింది ఎందుకు. ఏం చేసుకోవడానికి? నా ఆస్తిని కాల్చుకోవడానికేనా?' అన్నాడు. వెంటనే ఆయన అయిదువందల రూపాయలు తీసి ఇచ్చాడు. డాక్టర్‌జీ 'ప్రామిసరీ నోటు (హామీపత్రం) వ్రాసిస్తానన్నారు. బారిష్టర్ అభ్యంకర్'' నా బుద్ధి సరిగానే పనిచేస్తోంది. డాక్టర్ హెడ్గేవార్‌తో ప్రామిసరీ నోటు వ్రాయించుకున్నానని ప్రజలకు తెలిస్తే నా ముఖం మీద ఉమ్మేస్తారు. ఈ అభ్యంకర్ పిచ్చివాడైనాడు అంటారు. డాక్టర్ హెడ్గేవార్‌తో ప్రామిసరీ నోటు వ్రాయించుకుంటానా? తీసుకెళ్ళండి. మీకు అవకాశముంటే తిరిగి ఇవ్వండి. లేదా మానేయండి. అంతేగాని మీతో నేను ప్రామిసరీ నోటు తీసుకోను'' అన్నాడు.

మన గురించి ఎవరైనా ఇలా అనగలిగే వారున్నారా? అనగలగాలి. ఇలాంటి విశ్వాసం మనపట్ల కూడా ప్రజలకు మన శ్రేష్ఠ ప్రవర్తన ద్వారా కలగాలి. అన్ని విషయాల్లో నిర్మలత్వం, కామం, కాంచనం అనే రెండు విషయాలపట్ల అంతఃకరణంలో స్వచ్ఛతకోసం ప్రయత్న పూర్వకంగా కృషిచేయాలి. ఎందుకంటే ఈ రెండు విషయాలు మన మనస్సుపై దెబ్బతీస్తాయి. కాబట్టి ఆ కృషిచేయడం కష్టమూకాదు, అసంభవమూకాదు. అప్పుడే మనం విశ్వాసపాత్రులమవుతాం. మనం ఎవరి ఇంటికైనా వెళ్ళి వస్తుంటే, 'ఈయన ఎందుకు వస్తున్నాడు' అని అనిపించరాదు. ప్రతి ఇంటితలుపు మన కోసమే 24 గంటలూ తెరిచి ఉండే పరిస్థితి ఉండాలి.

ఈ విధంగా స్వయంగా నిర్మలమైన సౌశీల్యం, విశ్వాస పాత్రత కలిగి ఇతరులకోసం కష్టపడే సంసిద్ధత కల్గి ఉండాలి. కష్టపడటం అదీ బుద్ధిపూర్వకంగా కష్టపడటం అంటే అందరికీ నౌకరులాగా పనిచేయడంకాక,



వారి హృదయాల్లో మనపట్ల ఆదరణ కలిగేలా చూసుకోవాలి. మనం కష్టపడి పనిచేయటంవల్ల వాళ్ళ మనస్సుల్లో తామకూడా ఇతడికోసం కష్టపడాలనే భావన కల్గించాలి. దీంతోబాటు మన సంఘదృష్ట్యా సరైన వ్యవహారం ఉంటే, మన అంతఃకరణంలోని సంఘనిష్ఠ, ఆలోచనను గ్రహించి ఇతరులు మనతోబాటు సంఘకార్యంలో పాలుపంచుకుంటారు.

## కార్యవృద్ధి అంటే అర్థం

ఈ విషయాలన్నింటిని 'సాధారణ స్వయంసేవక్' గా అర్థం చేసుకొని, మన జీవితంలో పాటించాలి. ఈ కర్తవ్యాలన్నింటినీ అర్థంచేసుకొని మనం పనిచేయాలి. వీటివల్ల లాభమేమిటి? ఈ పనంతా సహజంగా ఆడుతూ పాడుతూ, కష్టపడకుండా జరిగేది కాదు. దానికోసం చాలా శ్రమ చేయవలసి ఉంటుంది.

'ఇదంతా ఎందుకోసం?' అనే ప్రశ్న అప్పుడప్పుడు మనస్సులో కలుగుతుంది. సంఘకార్యం పెరగటానికి అని ఎవరో అంటారు. కార్యం పెరగడం అంటే ఏమిటో అని ఇంకొకరంటారు. సంఘం నడుస్తోంది. బాగానేవుంది. అనేక వార్తాపత్రికల్లో సంఘంపేరు వస్తూనే ఉంది. కొందరు వ్యతిరేకంగా అంటున్నారు. సంఘం ఇక బాగానే పెరిగిందిగదా. ఇంకా ఎంత పెంచాలి? ఇలా ఆలోచనలు వస్తుంటాయి.

మనం ఆలోచిద్దాం. ఎందుకు పెంచాలి? మన ఎదుట ఏ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం? హిందూ సమాజంలో ఒక చిన్న సంస్థను తయారు చేయడం మన లక్ష్యంకాదు. అఖిల హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే మన లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. అయితే ఇంతపెద్ద హిందూ సమాజం సంఘటితమెలా అవుతుంది. ఎవరికి వారే సంఘస్థాన్‌లో వచ్చి ఎలా

Scanned with CamScanner

నిలబడతారు? ఇది ఎప్పుడైనా సాధ్యమవుతుందా అని ప్రజలడుగుతారు. వారు చెప్పేదీ నిజమే. ఇది పురుషులకు సంబంధించిన పని కనుక సమాజంలోని సగం జనాభా (మహిళలు) శాఖకు రావడంలేదు అనేది స్పష్టం. కొందరు తమనెందుకు తీసుకోరు అని అడుగుతుంటారు. ఇది కేవలం పురుషులకే పరిమితమైనదైనా చిన్నపిల్లలు శాఖకు రాలేరు. అలాగే పూర్తి వృద్ధులు, వికలాంగులు రావాలని వారికి అనిపించినా శాఖకు రాలేరు. మరి సంఘశాఖకు ఎవరు వస్తారు. దీనికి సంబంధించి ఒక పాతకాలపు నిర్వచనం ఉంది. 'ఎవరైతే స్వయంగా వారి రెండు కాళ్ళమీద నడుస్తూ రాగలరో వారే రండి' అనేది. రెండు కాళ్ళతో నడవడం నేర్చుకున్న శిశువుల దగ్గరనుండి, రెండు కాళ్ళతో నడవడం ఆపని వృద్ధుల వరకూ శాఖకు రావడానికి యోగ్యులైన స్వయంసేవకులే. ఇతరులపై ఆధారపడిన శిశువులు, వృద్ధులను వదలిపెట్టి మిగిలిన వారందరూ వస్తున్నారా? రావటంలేదు అనేది మనకు కన్పిస్తున్నదే. మరి దానికోసం మనం ఏం చేయాలి? అప్పటివరకూ మన సంఘటన పూర్తికానట్లే. కాబట్టి మన ఎదుట నిర్ధారించబడిన పరిమితి ఉంచుకోవాలి. ఆ పరిమితి ఏమిటని ప్రజలు అడుగుతుంటారు.

మొదట్లో ఒకసారి డాక్టర్‌జీ 'కనీసం ఇంత శాతం స్వయంసేవకులు తయారైతే మన కనీస లక్ష్యం పూర్తవుతుందని చెప్పారు. నేను ఆ శాతం ఎంత అనేది అంకెల రూపంలో చెప్పను. ఎందుకంటే నేను అది చెబితే ప్రజలు విపరీతార్థం తీస్తున్నారు. ఒకచోట నేను ఇంత శాతం సంఖ్య ఉండాలి అని చెప్పాను. కార్యకర్తలు వెంటనే భూతంవలె పని ప్రారంభించారు. శాఖలు మొదలై స్వయంసేవకులు తయారవగానే నాకు ఉత్తరం వ్రాశారు. 'మీరు చెప్పిన శాతం ప్రకారం స్వయంసేవకులు మావద్ద తయారయ్యారు. పని పూర్తయ్యింది. మరి ఇప్పుడు ఏం చేయాలి?' అని అందులో ఉంది. నేను



వారికి ఉత్తరంలో 'సత్యనారాయణస్వామి కథచెప్పుకొని అందరికీ ప్రసాదం పంచిపెట్టండి. సంఘశాఖను ఆపేయండి' అని వ్రాశాను. మరింకేమి చేయను? శాతం, నిష్పత్తి విషయంలో ఎంతటి భ్రాంతి. కాబట్టి అలా ఏదైనా చెబితే ఎంత విపరీతార్థమో! కాబట్టి ఏం చెప్పాలి?

## సంపూర్ణ సమాజం కోసం

సాధారణ స్వయంసేవక్ కర్తవ్యాల గురించి మనం ఏమేం ఆలోచించామో వాటిలో సంపూర్ణ సమాజంతో ఆత్మీయత, స్నేహ సంబంధాలు ఏర్పాటుచేయడం అనేది కూడా ఉంది. కేవలం మన నగరంలో, మన శాఖ చుట్టుప్రక్కలా మాత్రమేగాక ఈ సంబంధాలను మొత్తం హిందూ సమాజం పట్ల కల్గి ఉండాలి. నగరవాసులు, గ్రామవాసులు, దుర్గమారణ్యాలలో, కొండల్లో నివసించే వారంతా మన బంధువులే. వాళ్ళందరితో మనం నిత్యమూ సంబంధం కల్గి ఉండాలి. ఆత్మీయ సంబంధం కలిగి ఉండాలి. కలిసిపోవడం, విశ్వాసం, సహకార సంబంధాలు ఉండాలి. దానికోసం ఎంతమంది కార్యకర్తలు అవసరమో, వారిని తయారుచేయడానికి కావలసిన శాఖలను పూర్తి దేశమంతటా ప్రారంభించాలి. అవి నిత్య నియమితంగా జరిగే శాఖలు కావాలి. ఆలోచించండి. ఇది చాలా పెద్ద పని. దీన్ని మనమే చేయాలి. ఇది కాకుండా మరే పని మనకు సంతోషం కల్గించదు. అంటే మనం మన పనిని మన కార్యక్షేత్రమంతా విస్తరించాలి. విస్తరించిన పనిని ఎలాంటి పరిస్థితిలో కూడా తగ్గకుండా చూడాలి. అంటే కార్యవృద్ధి జరగడం ఆ తర్వాత కార్యం కనీసం అంతవరకైనా తగ్గకుండా నిత్య చిరంజీవిగా నిలుపుచూ జీవితాంతం చేయాల్సిన కార్యం మనముందు ఉంది. ఇంకా ఎంత పని ఉంది. ఎంత పని జరగాల్సి ఉంది. మనం ఎక్కడ ఉన్నాం అనేది ఆలోచిస్తే మనం చేసింది ఎంత తక్కువో తెలుస్తుంది. కాబట్టి 'సాధారణ స్వయంసేవక్'గా

Scanned with CamScanner

మనం ఎంతో ఎక్కువ పరిశ్రమ చేయాల్సిన అవసరం ఉంది. దానికి వెనుకాడటం అనేది ఎంత అయోగ్యమో, శోభనివ్వదో ఆలోచించుకొని, తదనుసారం మళ్ళీ మన జీవన రచన చేసుకోవాలి. అంతేకాదు అత్యంత కర్తవ్యనిష్ఠగల కార్యకర్తగా మారి పనిచేయడంలో అగ్రేసరులం కావాలి.

ఇంత త్వరితగతి (Urgency) మన స్థితి ఏమిటో మనకు కనిపిస్తూనే ఉంది. మన హిందూ సమాజం తనను తాను మరచిపోయింది. 'ఇది నా దేశం' అని చెప్పడానికి కూడా అనేకమందికి ధైర్యం లేదు. మాతృభూమి పట్ల ప్రేమ అత్యంత దుర్బలంగా కన్పిస్తుంది. అందుచేత సమాజంలో స్వార్థమనే పొగలు వ్యాపించి ఉన్నాయి. స్వార్థం కారణంగా దుర్గుణాలు, అవినీతి పెరిగాయి. వర్గవైషమ్యాలు పరస్పర ఈర్ష్య, మాత్సర్యం అనే పొగలు కమ్ముకున్నాయి. సమగ్ర సమాజం ముక్కచెక్కలై చిన్నాభిన్నమై అధోగతి వైపు పయనిస్తోంది. ఈ స్థితి నేడు మనకు కనిపిస్తోంది.

## ఒకే ఒక మార్గము

ఇలాంటి పరిస్థితుల నాధారం చేసుకొని అనేకులుగా శత్రువులు మన ఇంటిలోకి చొరబడి కాచుకొని కూర్చున్నారు. శత్రుత్వంతో వారు మన సమాజానికి నష్టం కల్గజేయడంలో వచ్చిన ఏ అవకాశాన్ని వృథా చేయటంలేదు. ఈ శత్రువులకు సహకరించడానికి బయటి శత్రువులు సిద్ధంగా ఉన్నారు. వీరివల్లనే మన సంపూర్ణ దేశం చుట్టుముట్టబడి వుంది. అన్ని సరిహద్దులవద్దా శత్రువులు నిలబడి సవాలు చేస్తున్నారు. అక్రమంగా చొచ్చుకువస్తున్నారు. ఎప్పుడు నేరుగా దురాక్రమణచేస్తారో అన్నట్లే వుంది. మనమేమో ఒకరికొకరి మధ్య ఈర్ష్య, ద్వేషం, కొట్లాటలు, శీలరాహిత్యం, దేశం గూర్చి మరచిపోవడం లాంటి దోషాల కారణంగా ఒక రకంగా అరాచకత్వం ప్రబలుతోంది. ఈ విధమైన ఛిన్నాభిన్నమైన భీషణ పరిస్థితుల కారణంగా ఆక్రమణ చేయబోతున్న శత్రువులకెదురు నిలవటానికి కూడా శక్తి మనలో లేదు. ఇలాంటి పరిస్థితి కన్పడుతోంది. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే ఒకే ఒక సమాధానం మనముందు కన్పిస్తోంది. ఆ సమాధానం ఏడుస్తూ కూర్చోవడంకాదు శత్రువుకు మూడో దేశమేదో ఆయుధాలను అందిస్తున్నదనే ప్రచారంచేస్తూ ఏడవటంకాదు. అది భీరువుల లక్షణం. మనం ప్రయత్నంచేసి వాళ్ళకంటే బలవంతులుగా తయారై దృఢంగా ఎదురు నిలబడలేమా? పరాక్రమవంతులు, బహుగుణ సంపన్న, స్వాభిమాన జాతిలక్షణం ఎదురు దెబ్బతీయడమే. మన భుజబలంపై భరోసాతో నిలబడాలి. కారణాలు వెదకడంవల్ల పని జరగదు. లేదా ఇతరులు మాపై ఆక్రమణ చేస్తున్నారని ఏడవడం, పెడబొబ్బలు పెట్టడంద్వారా జరగదు. వారు చేస్తూనే వుంటారు. ఎప్పటి వరకైతే మనం దుర్బలులుగా ఉంటామో, ఆక్రమణకు అనుకూలంగా ఉంటామో, అప్పటివరకూ వాళ్ళు ఆక్రమణ చేస్తారు. దెబ్బతీస్తారు.

అప్పుడు మన పని ఏమిటి? ఆత్మవిస్మృతికిలోనైన ఈ విశృంఖల సమాజమే దీనికి కారణం. ఆ సమాజం యొక్క విస్మృతిని దూరంచేయాలి. నా మాతృభూమి, సమాజమంతా నాదే, ఇది నాదేశం; ఈ భూమిలో సర్వ సమర్థమైన, వైభవ సంపన్నమైన, సుస్థిర ప్రభుత్వంగల, స్వాభిమాన పూర్వకమైన జాతి జీవనాన్ని స్థాపించాలనే అనుభూతిని ప్రతి ఒక్కరి అంతరంగంలో నిర్మాణం చేయాలి. ఈ జాగృతి, మన నిత్య వ్యవహార బలంపై సమగ్ర సమాజాన్ని ఆత్మవిశ్వాసమనే త్రాటిపై నిలబెట్టాలి. అందరికీ అనుశాసనం అలవాటు చేసి ఆసేతు హిమాచలం, అన్ని సమస్యలను ఎదుర్కోగల్గిన యోగ్యమైన సంఘటిత జాతీయశక్తి రూపంలో మన సమాజాన్ని నిలబెట్టాలి. ఇది తప్ప ఇంకే మార్గమూ లేదు. మిగిలిన



Scanned with CamScanner

మార్గాలన్నీ పైపై మాత్రమే. మన సమాజ శరీరంలో పేరుకుపోయిన మురికిని తొలగించి, శరీరాన్ని మొత్తం శుభ్రంచేసి, సమగ్ర చైతన్యం కలుగజేసి, మొత్తం శక్తిని మరొక మారు జాగృతం చేసే కార్యమే మన సంఘకార్యం. దీనికి మినహా మరో తరుణోపాయంలేదు.

ఈ కార్యం చేసే సౌభాగ్యం మనకు ఈశ్వర కృపవల్ల లభించింది. మనం దాని 'సాధారణ స్వయంసేవకులం'. అలాంటి అసామాన్యమైన, శ్రేష్ఠమైన గౌరవాన్ని పొందాం. ఈ అనుభూతిని మనస్సులో ఉంచుకొని మనం కార్యంలో లీనం కావాలి. మన మొత్తం శక్తి, బుద్ధి, సమయం కార్యంకోసం సమర్పించి తక్కువ సమయంలో మన నుండి కోరబడే సంఘకార్యం అత్యంత విస్తృతరీతిలో జరిగేట్లు ప్రయత్నించాలి. అది మన కర్తవ్యం. అందరూ దీన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలి. ఇదే మీ అందరికీ ఈ సమయంలో నా ప్రార్థన.



# సంఘ కార్యకర్త

## శ్రీ సురేశ్‌రావు కేతకర్

ఈ కార్యక్రమానికి 'వర్గ' అనే పదం వాడుతున్నాం. అప్పుడప్పుడూ ఈ 'వర్గ'కు ప్రారంభంలో ఇంకో పదం చేర్చబడుతుంది. ఆ పదం 'అభ్యాస'. అభ్యాసవర్గ, ప్రదర్శన అనే రెండింటి మధ్య ఒక మౌలికమైన తేడా ఉంది. అభ్యాస వర్గలో అక్కడ కలిసిన వారంతా, తాము చేయాలనుకున్న పని గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ప్రదర్శనలో తాము చేసే పనిని ఇతరులకు చూపడానికి ప్రయత్నిస్తారు. నిన్నటి నుండి ఇప్పటి వరకు కార్యకర్తల మందరం అభ్యాసవర్గ పేరుతో ఇక్కడ ఏకత్రితమై, మన పనికి సంబంధించి వివిధ విషయాల గురించి చర్చించుకున్నాం. ఈ వర్గ సమారోప్‌లో నన్ను మాట్లాడవలసిందిగా కోరారు. అందుకొరకై మీ ముందు నిలుచున్నాను.

### డాక్టర్జీ కుశల సంఘటకుడు

మీ దేశానికి చెందిన ప్రసిద్ధ హిందీ రచయిత ఎవరని మిమ్మల్ని ఎవరైనా అడిగారనుకోండి. దానికి జవాబుగా మున్షీ ప్రేంచంద్ అని చెబుతారు. అదే భారతదేశానికి చెందిన ప్రముఖ కవి పేరు చెప్పమంటే మీరు రవీంద్రనాథ్ ఠాగూర్ అని చెబుతారు. భారతదేశానికి చెందిన అందమైన వ్యక్తి ఎవరంటే మీ జవాబు సుభాష్ చంద్ర బోసు అవుతుంది. ఇలాంటి అనేక రకాలైన ప్రశ్నలకు జవాబు డా॥ హెడ్గేవార్ కాదు. మరైతే డాక్టర్‌జీ విశేషత ఏమిటి? ఇలాంటి ప్రశ్న ఎవరైనా వేస్తే దానికి సమాధానం - కుశలుడైన సమాజ సంఘటకుడు అంటే డా॥ హెడ్గేవార్. సమాజ సంఘటకుడు - ఈ పదం

Scanned with CamScanner

రెండు అర్థాలనిస్తుంది. ఒక అర్థం సమాజంలో మార్పు అని కాగా, ఈ పద్ధతి ద్వారా ఏదైతే జాగృతమైందో దాని సంఘటన అనేది రెండవ అర్థం. సమాజం సంఘటితమైంది అంటే సంఘటనలోని ప్రతి వ్యక్తిలోనూ ఒక విశేషమైన భావ జాగృతి కలిగి, అలాంటి వారంతా ఒక చోటికి రావటమన్నమాట. ఈ కల్పనతో కుశల సమాజ సంఘటకుడు అనే శబ్దాన్ని డా॥ హెడ్గేవార్ పట్ల మనం ప్రయోగిస్తుంటాం.

అంతేకాదు డాక్టర్జీకి మరో ప్రత్యేకత కూడా ఉంది. ఉదాత్తమైన ఆలోచన, దాన్ని సాకారం చేయడానికి అవసరమైన విశిష్ట పద్ధతి - ఇలాంటి ఆలోచనలు చేసే వారు చాలా మంది ఉండవచ్చు. వివిధ రకాల జబ్బులకు మందుల గూర్చి తెలియచెప్పే ఒక పుస్తకం ఉంది. దాని పేరు 'చికిత్సా ప్రభాకర్'. ఆ పుస్తకం చదివాను. కాని అందులో చెప్పబడిన మందులను తయారు చేయటం అంత సులభం కాదని అర్థమైంది. నేను ఆ పుస్తకాన్ని కేవలం వినోదం కోసం చదివాను. 'చికిత్సా ప్రభాకర్'లో ప్రతి రోగానికి మందును గురించి ఇచ్చినా, దాన్ని తయారు చేయడం చాలా కఠినమైన పని. ఉదాత్తమైన ఆలోచన, దాన్ని సాకారం చేయడానికి అవసరమైన పద్ధతి చాలా సరళంగా ఉండటం అనేది డాక్టర్జీ యోగదానం. ఈ పద్ధతిని గురించి చెప్పడానికి, దానికి శాఖ అని పేరు పెట్టుకున్నాము.

## శాఖా పద్ధతి: విశేషతలు

మన శాఖా పద్ధతికి 5 విశేషతలున్నాయి. 1. దైనిక, 2. ఒక గంట కార్యక్రమం, 3. సర్వవ్యాపి, 4. అందరి కోసం, 5. సామాన్య కార్యక్రమం. శాఖ అంటే అదేదో సంవత్సరానికి ఒకటి, రెండు సార్లు చేసేదో లేక పండుగలాగా జరుపుకునేదో కాదు. శాఖ అంటే ప్రతి దినమూ జరగాల్సిందే.



శాఖా కార్యక్రమం ఒక గంటపాటు జరగాల్సిన నిర్ధారిత కార్యక్రమం. మిగిలిన 23 గంటలు వ్యక్తిగత కుటుంబ జీవనానికి ఉపయోగించుకోవచ్చు.

## ఎక్కడ హిందువు ఉంటే అక్కడ శాఖ

శాఖ ఎక్కడ జరుగుతుంది? పవిత్ర గంగానది ప్రవహిస్తూ ఉంటే గంగాస్నానం చేయాలనిపిస్తుంది. దానికోసం ప్రజలు హృషికేశ్ వెళ్తారు, హరిద్వార్, ప్రయాగ, వారణాసికి వెళ్తారు. పాట్నా దగ్గర కూడా గంగానది పారుతుంది. అయితే గంగాస్నానం చేయడానికి నేను పాట్నా వెళ్తున్నాను అని ఎవరూ అనరు. అంటే తీర్థస్థలం అనేది ముందే నిర్ణయమై ఉంటుంది. అదే విధంగా సమాజంలో సరైన మార్పు తీసుకువచ్చి, సమాజాన్ని సంఘటనం చేసే తీర్థ స్థలం నాగపూర్ అంటే కేవలం నాగపూర్‌లో ఈ మార్పు వస్తే చాలు అనేది మన భావన కాదు. మనం నాగపూర్‌లో రోడ్డు మీద తిరగడానికి వెళ్తే బజాజ్ కంపెనీకి చెందిన ఆటో రిక్షా కనిపిస్తుంది. మనం జమ్మూకు వెళ్ళినా అక్కడ బజాజ్ ఆటోరిక్షా కనపడుతుంది. మద్రాసు, బెంగుళూరు, త్రివేంద్రం, కలకత్తా, పోర్‌బందర్, అహ్మదాబాద్ - దేశంలో ఎక్కడికెళ్ళినా బజాజ్ ఆటో రిక్షా కనపడుతుంది. బజాజ్ ఆటో రిక్షా ఒకటి లేదా రెండు స్థలాల్లో తయారైనా దేశమంతటా కనిపిస్తుంది. గతంలో కేవలం పూనా, ఔరంగాబాద్‌లో మాత్రమే బజాజ్ ఫ్యాక్టరీ ఉండేది. అయితే సంఘ శాఖ అనేది ఒక విశిష్ట తీర్థ స్థలంలో ప్రారంభమైనా, వ్యక్తి నిర్మాణం చేసే ఈ ఫ్యాక్టరీలు అనేక చోట్ల ఉన్నాయి. నేడు దేశమంతటా 40 వేల స్థలాలలో సంఘ శాఖలున్నాయి. ఎక్కడైతే హిందూ సమాజం ఉంటుందో అక్కడ సంఘ శాఖ ఉండాలనేది మన ప్రయత్నం. అందుకే నేను 'సర్వవ్యాపి' అనే పదం ఉపయోగించాను. ఎక్కడికైనా వెళ్ళండి అక్కడ సంఘ శాఖ ఉండాలి.

Scanned with CamScanner

## అందరి భాగస్వామ్యం

భారతదేశానికి సైన్యం ఉందని మనకు తెలుసు. సైన్యం అవసరం ఏమిటి? దేశాన్ని రక్షించటం కోసం సైన్యం అవసరం. సైన్యంలో చేరమని వార్తాపత్రికల్లో ప్రకటనలు వస్తుంటాయి. నేను సంఘ అఖిల భారతీయ శారీరక ప్రముఖ్‌ను. సహజంగానే దేశ రక్షణ కొరకు పని చేయాలి. కాబట్టి సైన్యంలో చేరడానికి నిర్ణయించుకున్నాను.. అయితే నేను సైన్యంలో చేరడం సంభవమా? నా వయస్సు 55 సంవత్సరాలు. కానీ ఆ ప్రకటనలో ఇచ్చిన ప్రకారం ఉండాల్సిన వయస్సు 16 నుండి 18 సంవత్సరాలు. దాంతో నాకు సైన్యంలో చేరే అవకాశం లేదు. కానీ సంఘ శాఖలో కేవలం యువకులకు మాత్రమే ప్రవేశం అనే మాట లేదు. నేడు సంఘంలో తెల్లవెంట్రుకలతో తల పండిన వారేగాక, ఇప్పుడిప్పుడే రెండు కాళ్ళతో నడవగలుగుతున్న శిశువులు కూడా ఉన్నారు. కాబట్టే నేను శాఖకున్న విశేషాల్లో 'అందరికోసం' అనే పదాన్ని ఉపయోగించాను.

## శాఖా కార్యక్రమం

సంఘ శాఖలో మనం ఎలాంటి కార్యక్రమాలు చేస్తుంటాం? ఈ కార్యక్రమాలెలా ఉంటాయో ఒకసారి స్వయంగా చూస్తే తెలుస్తుంది. కొందరు ప్రౌఢులు కూర్చొని గీత్ అభ్యాసం చేస్తుంటారు. కూర్చుని చేసే ఆసనాలు చేస్తుంటారు. శరీరం సహకరిస్తే సూర్య నమస్కారాలు చేస్తారు. యువకులు, తరుణులు అయితే నియుద్ధ చేస్తారు. ఉత్సాహంతో ఆటలాడుతారు. ఈ కార్యక్రమాలన్ని సామాన్యమైనవే అయినా అసామాన్యమైన మార్పును తీసుకు వచ్చేవే. తను చేయాలనుకున్న సంఘటన కొరకు ఇలాంటి శాఖ అనే అసాధారణ కార్యపద్ధతిని స్వీకరించడమే డాక్టర్‌జీలోని విశిష్టత.



## మన పనికి చైతన్య శక్తి - కార్యకర్త

మనలో ఏ ఆలోచన ఉన్నా, దాన్ని సాకారం చేసుకోవాలంటే ఏదో ఒక పద్ధతిని అనుసరించాలి. ఈ ఆలోచన, పద్ధతి ఏమిటో కాస్త ఆలోచించండి. నా దృష్టిలో ఆలోచన అంటే 'శబ్దం', పద్ధతి అంటే 'కృతి'. ఏ పనికైనా ఏదో ఒక సత్యం నిర్ణయమై ఉంటుంది. దానికోసం ఒక మార్గం కూడా నిర్ణయమై ఉంటుంది. ఇక్కడ సత్యం అంటే 'శబ్దం', మార్గం అంటే 'కృతి' అని అర్థం చేసుకోవాలి. ఈ విధంగా కార్యంకోసం సాధ్యం ఉంటుంది. సాధ్యంను సాధించుకోవటానికి సాధనం ఉంటుంది. ఇక్కడ కూడా సాధ్యం అంటే 'శబ్దం', సాధనం అంటే 'కృతి'. సంఘటనా కార్యంలో చేతనాశక్తి ఎవరు అని ఆలోచిస్తే దానికి మనిషి అని తెలుస్తుంది. అలాంటి మనిషినే సంఘంలో 'స్వయంసేవక్' అంటారు. కొన్ని విశేష కారణాలవల్ల స్వయంసేవక్‌కే ఇంకొక పదం కూడా చేర్చుతుంటాం. ఆ పదమే 'కార్యకర్త'. ఇలాంటి స్వయంసేవక్ కార్యకర్తే మన పనికి చైతన్య శక్తి. మనమంతా కార్యకర్తలమే కాబట్టి మనం ఏ విషయం గురించి ఆలోచిస్తున్నా, చివరికి అభ్యాస వర్గలో కూడా కార్యకర్త గురించి ఏదో ఒక విషయం చర్చించుకోవటం అత్యంతావశ్యకం. ఈ 'కార్యకర్త' గురించి కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను.

## కార్యకర్త రకాలు

సంఘంలో మూడు రకాల కార్యకర్తలు ఉన్నారు. అందులో మొదటి రకం కార్యకర్తలు ప్రచారకులు. పూర్తి సమయం ఇచ్చి కేవలం సంఘ పని చేసే వారు. ప్రస్తుతం దేశమంతటా 2200కు పైగా ప్రచారకులు ఉన్నారు. విశాలమైన సమాజంలో సంఖ్య దృష్ట్యా ప్రచారకులు చాలా తక్కువ మందే. ఇక రెండవ రకం శాఖా కార్యకర్తలు అని పిలువబడుతారు. వీరిలో ఒకరు

Scanned with CamScanner

కార్యవాహ కావచ్చు. మరొకరు ముఖ్య శిక్షక్, గణ శిక్షక్, గణ అగ్రేసర్, గట నాయక్, ఉపగట నాయక్ మొదలగు వారు. కార్యవాహ, ముఖ్య శిక్షకులు శాఖలోని మిగిలిన కార్యకర్తల కన్నా కొంత ప్రత్యేకత కలిగి ఉంటారు. ఇక మూడవ రకం కార్యకర్తల్లో మండల ప్రముఖ్, నగర శారీరక్ ప్రముఖ్, బౌద్ధిక్ ప్రముఖ్, ప్రాంత కార్యవాహ, ప్రాంత సంఘచాలక్ మొదలగు వారు ఉంటారు. కార్యకర్తల్లో కొందరికి నిశ్చిత ఉపశాఖ బాధ్యత ఉండగా, కొందరికి ఒక పరిమితి గల భూభాగంలోని శాఖలకు మార్గదర్శనం చేయటం, సూచనలను అందించటం అనే బాధ్యతలు ఉంటాయి. రెండవ రకం బాధ్యత గల కార్యకర్తలకు దేశమంతటా 'పర్యటనా కార్యకర్త' అనే పదం ఉపయోగించబడుతుంది.

## సంఘ నౌకను నడిపించే తెడ్లు

పై రెండు రకాల కార్యకర్తల పని స్వరూపం స్థూలంగా నిర్ణయింపబడి ఉంది. ప్రత్యక్ష శాఖా కార్యంతో సంబంధం గల కార్యకర్తకు తన శాఖ ఒక పద్ధతి ప్రకారం నడపడమనే పని ప్రముఖమైనది. పర్యటనా కార్యకర్త ఆ పనికి ఒక దిశను చూపుతాడు. నదిలో ప్రయాణించే నౌకను నడపడానికి రెండు సాధనాలు ఉంటాయి. వాటిలో ఒకటి నౌక దిశను మార్చేందుకు ఉపయోగపడే చక్రం, దీని ద్వారానే నౌక సరైన దిశలో ప్రయాణిస్తుంది. ఇంకొక సాధనం తెడ్లు. రెండు లేదా నాలుగు తెడ్ల సహాయంతో నౌక ముందుకు పోతుంది. మనం నౌక అని దేనిని అంటాం? కేవలం దిశ మార్చేందుకు ఉపయోగపడే సాధనం (చక్రము) మాత్రమే ఉండేదా? కాదు గదా! నౌకలో కేవలం చక్రం మాత్రమే ఉంటే దిశ సరిగానే ఉంటుంది. కానీ ముందుకు మాత్రం నడవదు. ఉన్నచోటనే ఉండిపోతుంది. దిశ మాత్రం మారుతుంటుంది. కేవలం తెడ్లు ఉన్నది కూడా మంచి నౌక కాదు.



ఎందుకంటే అలాంటిది కేవలం ముందుకెళ్తుంది కానీ సరైన దిశలో వెళ్ళలేదు. ఒక మంచి నౌకను తయారుచేసే కార్మికుడు దానిలో ఒక చక్రం ఏర్పాటు చేస్తాడు. అలాగే తెడ్లు కూడా. తెడ్లు కదలికను నిర్దేశించగా, చక్రం దిశను నిర్దేశిస్తుంది. సంఘ నౌకను యోగ్యమైన మార్గంలో ముందుకు తీసుకెళ్ళడానికి కార్యవాహ, ముఖ్య శిక్షక్ లాంటి కార్యకర్తలు, సరైన దిశను చూపటానికి పర్యటనా కార్యకర్తలు ఉన్నారు. దీన్ని బట్టి ఇక్కడున్న మనమంతా 'నేను ఎలాంటి కార్యకర్తను' అనేది ఎవరికి వారే మూల్యాంకనం చేసుకోవాలి.

## గడియారపు ముల్లు - కార్యకర్త

ఇక్కడ కూర్చున్న వాళ్ళలో కార్యవాహ, ముఖ్య శిక్షక్, మండల, విభాగ్, నగర, ప్రాంత స్థాయి కార్యకర్తలున్నారు. మనకిచ్చిన బాధ్యత మేరకు, దానికి ప్రాముఖ్యమిచ్చి పనిచేస్తూ సంఘ కార్యాన్ని నిరంతరం ముందుకు తీసుకు వెళ్ళడమే కార్యకర్తలుగా మన బాధ్యత. చేతికి పెట్టుకునే గడియారం గురించి మనకు తెలుసు. అందులో ఒక ముల్లు చాలా వేగంగా తిరుగుతూ ఉంటుంది. అది తిరగటాన్ని మామూలు కంటితో చూడగలం. ఇంకొక ముల్లు ఉంటుంది. అది తిరగటాన్ని మామూలు కంటితో చూడలేము. కానీ 15, 20 నిముషాల తరువాత అది ముందుకు తిరుగుతోందని స్పష్టమవుతుంది. గడియారంలో మరొక ముల్లు ఉంటుంది. అది చాలా నిదానంగా ముందుకు తిరుగుతుంటుంది. అది ఒక చుట్టు (Round) తిరగడానికి 12 గంటలు పడుతుంది. ప్రతి గడియారంలోను ఈ మూడు ముళ్ళూ ఉంటాయి. వాటి రంగులు వేర్వేరుగా ఉన్నా అవి ఒకే పని చేస్తాయి. వాటి వేగం వేర్వేరుగా ఉండి, ఆకారం వేర్వేరుగా ఉన్నా ఆ ముళ్ళన్నీ ఒకే సమయాన్ని చూపుతాయి. అదే

Scanned with CamScanner

వాటి పని. మన పనిలో కార్యవాహ, ముఖ్య శిక్షక్, శిక్షక్, గటనాయక్, అగ్రేసర్ లాంటి బాధ్యతలు నిర్వర్తించే కార్యకర్తలు, శారీరిక్ ప్రముఖ్, బౌద్ధిక్ ప్రముఖ్, సేవా ప్రముఖ్, సంపర్క ప్రముఖ్, మాననీయ సంఘ చాలక్ లాంటి పేర్లతో పిలవబడే కార్యకర్తలు చేసే పని ఒకటే. సంఘకార్యాన్ని ఎలా పెంచాలి అనేదే ఆ పని. ఈ పనిని దృష్టిలో పెట్టుకుని అందరు కార్యకర్తలు తమ తమ బాధ్యతలు నిర్వర్తించాలి.

## కార్యకర్త అలంకరణ వస్తువు కాదు

మనం కూర్చున్న ఈ స్థలంలో పైన షామియానా ఉంది. మనల నెవరైనా దాని ఉపయోగం ఏమిటనడిగితే, దాని క్రింద కూర్చున్న వారికి వర్షం, ఎండ నుండి రక్షణ నివ్వటానికే అంటాము. అలాగే ఫ్యాన్లు తిరుగుతుంటాయి. దాని ఉపయోగమేమిటి అంటే వేసవిలో గాలికోసం అని ఎవ్వరైనా చెబుతారు. అలాగే విద్యుత్ బల్బులు ఎందుకంటే వెలుగును ప్రసరింపచేయడానికి, చీకటిని తొలగించడానికి. అయితే కొందరు ధనవంతుల ఇళ్ళలో గోడలపై జింక తల వ్రేలాడదీసి ఉండటం చూడవచ్చు. దీన్ని చూడగానే ఇక్కడ జింకతల ఎందుకు వ్రేలాడదీసి ఉందనే ప్రశ్న ఉదయిస్తుంది. దానివల్ల ఏదైనా వెలుతురు వస్తుందా? గాలి వస్తుందా? లేదు. అయితే అది కేవలం అలంకరణ కొరకే. అందం పెంచడానికే. జింక తల వల్ల ఆ ఇంటికి, గదికి అందం వస్తుంది. సంఘ కార్యంలో కూడా అందం పెరగడానికి ఎవ్వరైనా కార్యకర్తలున్నారా? అలాంటి ఆలోచన ఏమైనా ఉందా? లేదు కదా! సంఘ శాఖ అందం పెరగాల్సిందే కాని సంఘ కార్యాన్ని సుశోభితం చేయడానికి కార్యకర్తలెవరూ ప్రత్యేకంగా ఉండరు.

స్వర్గీయ నానారావు పాల్కర్ సంఘ సమర్పిత జీవితం గడిపారు. ఆయన



తన ఉపన్యాసాల్లో ఒక ఆంగ్ల వాక్యం వినిపించే వారు. అదేమిటంటే "There is no decorative post in RSS. All are living Posts.' అంటే సంఘంలో అలంకార ప్రాయమైన పదవులేవీ లేవు. అన్నీ సజీవ పదవులే. ఈ వాక్యాన్ని మనం ఎల్లప్పుడూ మననం చేసుకుంటుండాలి. నేను సంఘ కార్యాన్ని సుశోభితం చేయడానికి పని చేయటం లేదు. నేనొక సజీవ కార్యకర్తను అనే భావనతో నాకివ్వబడ్డ బాధ్యతతో సంఘ కార్యాన్ని పెంచడానికి, మార్గదర్శనం చేయడానికి ప్రయత్నించే కార్యకర్తను. ఈ ఆలోచనతో తనకు తాను అభివృద్ధి చెందటమే కార్యకర్త నుండి సంఘం ఆశించేది.

## ఏకోహం బహుస్యామ

ఇంకొక పద్ధతిని గురించి ఆలోచిద్దాం. ఒకసారి నాగపూర్‌లో తిరగడానికి వెళ్తే బజారులో మొక్కజొన్న కంకులు (పొత్తులు) అమ్మే ఒక వ్యాపారి కనిపించాడు. అతని దగ్గరకు వెళ్ళి అతను అమ్మే కంకులను తినాలనిపించింది. కొన్నింటిని తీసి ఒక మంచి కంకి (పొత్తి) ఇచ్చాడు. మంచి పొత్తి (కంకి) అంటే ఏమిటి? 100-125 గింజలున్న పొత్తి (కంకి)ని కొనుక్కొని నేను ఇంటికి వెళ్ళిపోయాను. ఇంటికి వచ్చిన వెంటనే మనసులో ఒక (ఆలోచన) అనుమానం కలిగింది. ఈ పొత్తిలో 100-125 గింజలున్నాయి కదా, మరి వ్యవసాయదారుడు విత్తేటప్పుడు, 100/125 విత్తనాలు ఒకే చోట కలిపి నాటుటవల్ల ఈ పొత్తిలో 100-125 గింజలు ఏర్పడ్డాయా? అని.

కాని అలా చేయరని మనస్సులో అనిపించింది. రైతులు భూమిలో ఒక్కొక్క విత్తనమే చల్లుతారు. తరువాత దానికి అవసరమైన ఎరువు, నీరు వేస్తే కొన్ని రోజుల తరువాత అంకురం బయటకొస్తుంది. తరువాత ఆకులు

వచ్చి ఆ తరువాత ఒక మొక్కగా ఏర్పడుతుంది. ఈ మొక్క 100-125 గింజలున్న పొత్తినిస్తుంది. విత్తనానికి తాను ఒక్కటనీ, తానే అనేకం కావాలని తెలుసు. ఈ ప్రకారంగానే మనం కూడా ఆలోచించాలి. నేను సంఘ కార్యకర్తను. నేనొక్కణ్ణే. నేను అనేకులుగా మారాలి. ఈ రకమైన మానసికతతో అనేక మంది కార్యకర్తలు కావడానికి ఎలాంటి ప్రేరణ నివ్వగలను. వారిని ఎలా కలపగలను. వారిని ఎలా వికసింపచేయగలను. ఈ ఆలోచనను మనస్సులో పెట్టుకుని కార్యక్షేత్రంలో పని చేస్తాననే భావన ఉండాలి. ఇందుకోసమే మన శాస్త్రాల్లో ఒక మాట చెప్పబడింది. 'ఏకోహం బహుస్యామ' - నేను ఒక్కడినే, నా నుండి అనేకులు రావాలి.

## సంఘస్థాన్ ద్వారా ఉత్పత్తి

మన హెడ్గేవార్ భవన్‌లో సంఘ వస్తుభండార్ ఉంది. అక్కడ మనకు టోపీ, నిక్కర్, పట్టా లభిస్తుంది. మన ముఖ్య శిక్షక్ లేదా కార్యవాహ అక్కడికెళ్ళి 'మా శాఖ కొరకు 6-6.5 అడుగుల ఒడ్డూ పొడుగు గల కార్యకర్త కావాలి. ధర ఎంత అని అడిగారనుకోండి. దానికి భండార్ ప్రముఖ్, 'సంఘ వస్తు భండార్ కార్యకర్తలను అమ్మే దుకాణం కాదు' అంటాడు. కార్యకర్త సంఘస్థాన్‌లో మాత్రమే తయారవుతాడు. నేను ఒక శాఖను నడుపుతున్నాను. మరి నా శాఖలో ఏం ఉత్పత్తి జరుగుతోంది? అని మనం ఆలోచించాలి. శాఖలో ఉత్పత్తి అంటే కార్యకర్త. దీన్ని దృష్టిలో ఉంచుకొని శాఖకొచ్చే స్వయం సేవకుల నుండి ఎవరిని కార్యకర్తగా తీర్చిదిద్దవచ్చు అని ఆలోచించాలి. ఒక రాయిని తీసుకొని ఒక చిన్న ఉలి సహాయంతో దానికి శిల్పి మంచి ఆకృతిని ఇస్తాడు. ఆ ఉలి సహాయంతోనే అవసరం లేని భాగాన్ని తొలగించి వినాయకుడి రూపాన్ని తయారు చేస్తాడు. మనం కూడా ఆ శిల్పిలాగా



ఆలోచిస్తూ పని చేసుకుపోవాలి. నా శాఖకు వచ్చే స్వయంసేవకుల దినచర్య, వ్యవహారంలో దురలవాట్లున్నాయి. వాటిని తొలగించి ఒక సజీవ కార్యకర్తను తయారు చేయగలను అనే విశ్వాసం కలిగి ఉండాలి. కార్యవాహ, ముఖ్యశిక్షక్ కూడా ఒక శిల్పి బాధ్యతను నిర్వహించాలి. నా సంఘస్థాన్‌లో మట్టి నుండి నేను కార్యకర్తను తయారు చేయగలను అనే స్పష్టమైన ఆలోచనను మనస్సులో ఉంచుకొని శాఖా కార్యం ప్రారంభించాలి.

## కార్యకర్త ఎలా ఉండాలి?

పని చేస్తున్నప్పుడు కార్యకర్త ఒంటరివాడు కాదు, ఇతరులను తన వెంట కలుపుకొనిపోయేవాడు కాబట్టి సామూహిక వ్యక్తి అవుతాడు. సామూహికత్వంలో పని చేస్తున్నప్పుడు కార్యకర్త ఎలా ఉండాలి? ఈ విధంగా ఆలోచిస్తే మన మనస్సుకు తట్టే మొదటి లక్షణం ఆలోచన. రెండవది చర్చ. మూడవది నిర్ణయం. నాల్గవది యోజన. అయిదవది శ్రమించటం. ఆరవది విజయం. మన కార్యకర్త ఒక సమూహంలో పనిచేసే కార్యకర్త. మా శాఖకు నేను కార్యవాహగా ఉండేవాడిని. మా శాఖకు ముఖ్య శిక్షక్ ఉండేవాడు. మా శాఖ సాయం శాఖ కావడంతో ఒక తరుణ శిక్షక్, ఒక బాల శిక్షక్, ఇద్దరు శిశు శిక్షకులు, ముగ్గురు గట నాయకులు ఉండేవారు. వీళ్ళందరమూ కలిసి 14 మంది కార్యకర్తలం ఉండేవారం. మా శాఖలో మేమంతా సామూహికంగా పనిచేసే కార్యకర్తలం. మన శాఖను సరిగా నడపడానికి ప్రతి కార్యకర్త స్వయంగా ఆలోచించాలి.

మన సంఘస్థాన్‌లో ఎలాంటి కార్యక్రమాలు జరగాలి. నా మనస్సులో వచ్చిన ఆలోచనను ఆచరణలో పెట్టడం ప్రారంభించాను. ఇది సరైనదా ? సంఘంలో ఇలాంటివి జరగవు. నా మనస్సులో కలిగిన ఆలోచనను నా తోటి కార్యకర్తలందరి ముందుంచుతాను. అందుకోసమే నేను చర్చ అనే పదాన్ని

Scanned with CamScanner

ప్రయోగించాను. ఇలాంటి చర్చ ఆధారంగా మా కార్యవాహ ఏ నిర్ణయం తీసుకుంటాడో అదే మా అందరి నిర్ణయమవుతుంది. నిర్ణయం జరిగిన తరువాత దాన్ని సరిగా చేయటానికి యోజన చేయాలి. ఆ యోజన ప్రకారం పని చేయడానికి ప్రతి కార్యకర్త శ్రమించవలసి ఉంటుంది. దాని ఆధారంగానే ఆ పనిలో విజయం లభిస్తుంది.

## ఆలోచన, వ్యవహారం

వ్యక్తిగతంగా కార్యకర్త, సామూహికతలో కార్యకర్త - ఇలా రెండు రకాలుగా కార్యకర్త కనిపిస్తాడు. ఈ పద్ధతిలో మనం మన పనిని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తాము. మన శాఖా కార్యాన్ని పెంచేటప్పుడు మన శాఖ వికాసం ఒక విశిష్ట పద్ధతిలో జరగాలని భావించాలి. సంఘకార్యం చేసే కార్యకర్తలందరూ ఈ విశిష్ట పద్ధతిలో ఆలోచిస్తూ పని చేయాలి. ఇందులో మొదటి పని శాఖలో జరిగే కార్యక్రమాలన్నీ సరైన పద్ధతిలో జరగాలి. కార్యవాహ, ముఖ్యశిక్షక్, వారి సహచర కార్యకర్తలపై ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. ఒక గంట శాఖా కార్యక్రమం. మిగిలిన 23 గంటలూ ఆ పనికి కావలసిన వ్యవహారం కలిగి ఉండటం కూడా మన బాధ్యత. దానివల్లే శాఖ సువ్యవస్థితంగా ఉంటుంది.

## సువ్యవస్థిత శాఖ ఏది?

వ్యవస్థిత శాఖ అని దేనినంటారు? మంచి శాఖకుండే మొదటి లక్షణం యోజనాబద్ధ కార్యక్రమం. 60 నిముషాలను ఎలా విభజించుకోవాలి. దీనికి సంబంధించి శారీరక విభాగ్ నుండి ఒక సూచనాపత్రం తయారుచేయబడింది. అది మీరు చూసే ఉంటారు. అందులో 60 నిముషాలలో ఎలాంటి కార్యక్రమాలు తీసుకోవాలో సూచించబడింది. కొన్ని కార్యక్రమాలు శక్తి ఉపాసన, కొన్ని అనుశాసనం, కొన్ని విజుగీషు ప్రవృత్తి



పెంచేవిగా ఉంటాయి. అలాగే కొన్ని మన హృదయాల్లో దేశభక్తి భావనను పెంచేవిగా ఉండాలి. ఈ ప్రకారంగా శక్తి, అనుశాసనం, విజుగీషు ప్రవృత్తి, దేశభక్తిని పెంచే నాలుగు పద్ధతుల కార్యక్రమాలతో మన శాఖ జరగాలి. దీనికోసం శాఖలో యోగ, సూర్యనమస్కారాలు, పరుగు, ప్రహార్లు, ప్రాథమిక సమత, ఆటలు, దేశభక్తి గీతాలు, అమృత వచనం, నిత్యప్రార్థన లాంటి వివిధ కార్యక్రమాలు తీసుకోవచ్చు. ప్రతిరోజూ 60 నిమిషాలపాటు జరిగే శాఖలోని ఈ కార్యక్రమాల వల్ల మన పని జరగటం అవసరం.

## వ్యవస్థకు సంబంధించి

మన పనికి సంబంధించి రెండవ లక్షణం - వ్యవస్థ. మనదొక సంఘటన. సంఘటన అనగానే వ్యవస్థ అత్యవసరమైంది. బట్టల వ్యాపారానికి సంబంధించి బొంబాయి, అహ్మదాబాదు లాంటి నగరాలు ప్రఖ్యాతి. మన నాగపూర్ నగరంలో కూడా బట్టలు తయారవుతాయి. బట్టల్లో అనేక రకాలుంటాయని మనకు తెలుసు. అది మొదట కేవలం పత్తిద్వారానే తయారయ్యేవి. ప్రస్తుతం కృత్రిమ దారాలతో కూడా తయారవుతున్నాయి. 50శాతం దూది, 50శాతం కృత్రిమ దారం కూడా ఉపయోగించబడుతోంది. పట్టు ద్వారా కూడా బట్టలు తయారుచేయబడ్తున్నాయి. ఈ విధంగా బట్టల్లో అనేక రకాలున్నా ఒక విషయం మాత్రం సాధారణం. అదేమిటంటే ప్రపంచమంతటా బట్టలను చూస్తే నేసిన విధానం తెలుస్తుంది. దారపు పోగులు నిలువుగాను, అడ్డంగాను (పడుగు, పేక) అల్లుటద్వారానే చక్కని గుడ్డను నేయవచ్చును. కేవలం నిలువు పోగు (దారం) ద్వారా గుడ్డ నేయబడదు. మనం కూడా ఒక వస్త్రం లాంటి సంఘటనను నిర్మాణం చేయాలనుకుంటున్నాం. అందులో నిలువుపోగు మన శాఖలోని స్వయంసేవకుల సూచీకాగా, అడ్డుపోగు అందరితో సంపర్కం కల్గిన గటనాయక్. ఈ పద్ధతి ద్వారా మనం సంఘటన అనే వస్త్రాన్ని తయారు చేస్తున్నాము. ఇందుకోసం ప్రతిశాఖలో స్వయంసేవకుల

Scanned with CamScanner

సూచీ తయారుచేయాలి. ఆ సూచీ ఏదో ఒక వ్యక్తి మనస్సులో కాకుండా ఒక కాగితం లేదా డైరీలో వ్రాసి ఉంచాలి. కాగితంపై స్వయంసేవకుల పేర్లు వ్రాయటంతోబాటు, వారిని సంపర్కం చేయటానికి గటవ్యవస్థ కూడా ఏర్పాటు చేసుకోవాలి.

## శాఖలో గటవ్యవస్థ

సంఘటనాత్మక శక్తిని నిర్మాణం చేయడంలో రెండు అంశాలు ప్రముఖపాత్ర నిర్వహిస్తాయి. అవి 1. స్వయంసేవకుల సూచీ 2. గట వ్యవస్థ ఏదైనా పండుగ లేదా ఉత్సవ సందర్భంగా గట వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. ఆ ఉత్సవం పూర్తికాగానే గటనాయక్ స్వయంసేవకుల సూచీని పట్టించుకోవడం మానేస్తాడు. దైనందిన శాఖకోసం దాన్ని, దృష్టిలో ఉంచుకోడు. సంఘటనాకార్యంలో ఈ ఉదాసీనత ఏవిధంగాను సరైందికాదు. సంఘకార్యం నిరంతరం వృద్ధికావాలంటే మనమంతా ఆ విషయంలో శ్రద్ధ వహించాలి. కార్యవాహ, ముఖ్య శిక్షకులు తమతమ శాఖల్లో స్వయంసేవకుల సూచీ తయారుచేసి, వారిని సంపర్కం చేయడానికి గటనాయకులను నియమించాలి. ఆ గటనాయకులు ప్రతిరోజూ పనిచేయడానికి ప్రోత్సహించాలి. గటనాయకులకు కనీసం నెలకొక బైఠక్ తీసుకోవాలి. ఈ విధంగా వ్యవస్థ నిర్మాణం చేసుకోవాలి. ప్రతి మండల, నగర, భాగ్‌లో ప్రతి శాఖ కోసం ఈ విధమైన వ్యవస్థ ఏర్పాటుచేసే ఆలోచన, పర్యటనా కార్యకర్తలకుండాలి.

## కొత్తవారిని తయారుచేసుకోవడం

మన పనిలో మూడవ అంశం శాఖా ఉపస్థితి. ఉపస్థితితోబాటు నాల్గవ అంశమైన కొత్తవారిని తయారుచేసుకోవటం అనేది కూడా ముఖ్యమైనది. నూతన కార్యకర్తలను తయారుచేసుకునే స్థలం శాఖ. ప్రతిసంవత్సరమూ



కనీసం 4గురు కార్యకర్తలను మన శాఖ తయారుచేయగల్గాలి ఈవిధమైన ఆత్మవిశ్వాసం కార్యవాహ, ముఖ్యశిక్షక్‌లో ఉండాలి. శాఖ నిర్వహించటంలో కార్యక్రమం, వ్యవస్థ, ఉపస్థితి, నూతన కార్యకర్తల తయారీ అనే నాలుగు అంశాలూ ప్రముఖమైనవి. వీటన్నింటితోబాటు ఒక గంటసేపు నడిచే దైనిక శాఖ బాధ్యత కార్యవాహ, ముఖ్య శిక్షకుల భుజాలపై ఉంటుంది.

## ప్రశిక్షణ వ్యవస్థ

శాఖకున్న మరో ముఖ్య లక్షణం ప్రశిక్షణ. ప్రశిక్షణ అనేది రెండురకాలు. ఒకటి బైఠక్ కాగా మరొకటి సంఘస్థాన్‌లో జరిగే శారీరక వర్గ. బైఠక్‌లో ప్రశిక్షణ అనేది ఒక భాగం. బైఠక్‌లో ఎలా కూర్చోవాలి. ఎలా చర్చించాలి, చర్చలో మనకు నచ్చని అంశాలుంటే, మన అసంతృప్తిని ఎలాంటి పదాలతో వ్యక్తీకరించాలి మొదలైన విషయాలద్వారా వ్యక్తులు నేర్చుకోగలుగుతారు. సామూహికంగా ఎలా పనిచేయాలి (How to work in group). దీని కోసం కార్యకర్తలకు ప్రశిక్షణ ఇవ్వడానికి కార్యకర్తల బైఠక్ ఉపయోగపడుతుంది. ప్రతిశాఖలో సాప్తాహిక్ బైఠక్ జరగటం సరైన పద్ధతి. భాగ్ బైఠక్ నెలకొకసారి, మహానగర్ లేదా ప్రాంతబైఠక్ సంవత్సరానికి ఒకటి లేదా రెండుసార్లు జరగాలి. బైఠక్ జరిగే సమయం ఎంత ఉన్నా, బైఠక్‌ల ద్వారా కార్యకర్తలకు ప్రశిక్షణ ఇవ్వటం ముఖ్యమనే విషయం మన మనస్సుల్లో ఉండాలి.

ఇదే విధంగా సంఘస్థాన్‌లో జరిగే శారీరక వర్గ గురించి కూడా ఆలోచించాలి. ఏ స్థలంలో, ఎప్పుడు వర్గ నిర్వహించాలో ఆలోచించాలి. దానికి సంబంధించి పూర్తి స్వేచ్ఛ ప్రతి ప్రాంతానికి ఇవ్వబడింది. వర్గ మాత్రం తప్పనిసరిగా జరగాలి. దీన్ని దృష్టిలో ఉంచుకొని వర్గ సరిగా జరిగేట్లు చూడాలి. మనమంతా 'షర్బత్' అనే పదం విని ఉంటాం. షర్బత్‌లో ఏమేమి ఉంటాయని ఎవరినైనా అడిగితే నీళ్ళు, చీనీ పండు (బత్తాయి), నిమ్మకాయ

ఉప్పు మిశ్రమం ఉంటుంది అని చెబుతారు. మనం 10 లీటర్ల నీటిలో 1 చెంచా చక్కెర వేసి, రెండు నిమ్మకాయల రసం పిండి, కొంత ఉప్పువేసి షర్బత్ అని ఎవరితోనైనా అంటే ఏమవుతుంది? దాన్ని తాగిన వ్యక్తి ఇవి నీళ్ళు మాత్రమే అంటాడు. అందులో చక్కెర, ఉప్పు, నిమ్మకాయ, నీళ్లు ఉన్నా అది షర్బత్ కాదు. ఎందుకంటే అందులో నీళ్లు ఎక్కువగా ఉండి మిగిలినవాటి పరిమాణం తక్కువగా ఉంది. ఈ ప్రకారంగా 5 సం॥లకొకసారి మన శారీరక వర్గ జరిగిందనుకోండి. వర్గ జరిగినట్లే. కానీ 5 సం॥లకొకసారి జరిగినట్లు. 5 సం॥లకొకసారి జరుగుతుంది కాబట్టి నియమితంగా జరిగినట్లే. ఆంగ్లంలో దీన్ని ఫ్రీక్వెన్సీ అంటారు. అయితే అది చాలా తక్కువగా ఉందన్నమాట. ప్రశిక్షణ అనేది మళ్ళీమళ్ళీ జరుగుతూ ఉండాలి. ఇది ముఖ్యంగా పర్యటనా కార్యకర్తల పని.

## కార్యవిస్తరణ

పర్యటనా కార్యకర్తలకు సంఘకార్యవిస్తరణ రెండవ ప్రముఖమైన పని. ప్రస్తుతం మన సంఘకార్యం ఎన్ని స్థలాల్లో జరుగుతున్నదో, వాటికంటే ఎక్కువ స్థలాల్లో జరగాలి. ఈ దృష్టితో కొత్త శాఖ ఎక్కడైతే బాగా జరుగుతుందో ఆలోచించాలి. అక్కడికి కనీసం ఇద్దరు కార్యకర్తలను ఎలా పంపవచ్చు అనే విషయంకూడా ఆలోచించాలి. కొత్తశాఖ ప్రారంభమైతే, దాని ఆధారంగా అనేకపద్ధతుల్లో కార్యవిస్తరణ చేయడానికి ప్రయత్నించవచ్చు. ఈ పని శాఖా కార్యవాహదికాదు. ఏ శాఖ నుండి ఏ స్వయంసేవక్‌ను కొత్త శాఖ ప్రారంభించడానికి పంపాలనే బాధ్యత నగర కార్యవాహది.

## స్వయంసేవకుల స్థాయి

పర్యటనా కార్యకర్త 'తయారీ' విషయంలో కూడా అధిక శ్రద్ధ వహించాలి. వేర్వేరు శాఖల్లోని స్వయంసేవకుల స్థాయి ఎలా ఉంది? వారేమని



భావిస్తున్నారు? చెప్పిన విషయాలను ఎంతవరకు పాటిస్తున్నారు? శ్రమించి విజయం పొందటం అనేది వాళ్ళ స్వభావంగా మారిందా? అనేక పద్ధతులద్వారా, మన స్వయంసేవకులలో గుణాలు పెరుగుతున్నాయా? లాంటి ప్రశ్నలతో బేరీజు వేసుకోవాలి. వీటన్నింటిని ఉపయోజన చేసుకోవాలి. దీన్నే ఆంగ్లంలో Application అంటారు. స్వయంసేవక్ గురించి అన్ని విషయాలు తయారు చేసుకొని ఏ స్వయంసేవక్‌ను ఏ క్షేత్రానికి పంపాలనే నిర్ణయం చేయవలసిందికూడా పర్యటనా కార్యకర్తల పనే. సంఘక్షేత్రం కాకుండా సమాజంలోని వివిధ క్షేత్రాలలోకి సంఘంద్వారా సంస్కరింపబడిన స్వయంసేవకులను అవసరమైనపుడు పంపడం పర్యటనా కార్యకర్త పని.

## సంఘకార్యానికి ఆధారం

శాఖ అనగానే సంఘకార్యం - శాఖా నిర్వహణ, ప్రశిక్షణ, విస్తరణ, ఉత్పత్తి, ఆచరణ (Execution, Education, Expansion, Production and Application) - ఈ అయిదింటిపై ఆధారపడింది అనే దృష్టి ఉండాలి. ఇందులో నిర్వహణ అనే బాధ్యత కార్యవాహ లేదా ముఖ్య శిక్షక్‌పై ఉంటుంది. మిగిలిన నాలుగు పర్యటనా కార్యకర్తల బాధ్యత. మనమంతా కార్యకర్తలం కాబట్టి, మన నుండి అపేక్షించే కర్తవ్యాన్ని ..ంచి ఆలోచిస్తూ మన కార్యాన్ని నిరంతరంచేస్తూ ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేయాలి.

సాయం, ప్రభాత్, రాత్రి శాఖల గురించి మనం వేర్వేరుగా ఆలోచించాలి. సాయంశాఖ విషయంలో - మన శాఖ నుండి ప్రతి సంవత్సరం 15 రోజులు, 25 రోజులు విస్తారకులుగా ఇతర ప్రాంతాలకెళ్లి పనిచేయటానికి ఉత్సాహం చూపే వారిని నిర్మాణం చేయాలనే దృష్టి ఉండాలి. చదువు పూర్తయిన తర్వాత ఒక సం॥, రెండు సంవత్సరాలు, 5 సం॥లు సంఘపని చేయడానికి

Scanned with CamScanner

ప్రచారకులుగా వెళ్ళడానికి సిద్ధపడిన స్వయంసేవకులు మా శాఖలో నిర్మాణమయ్యారు. నేను కూడా నా జీవితంలో సంఘ కార్యానికి సర్వశ్రేష్ఠ స్థానాన్నిచ్చి, దానికొరకు నా జీవితాన్ని అవసరమైన విధంగా మార్చుకుంటాను - ఇలాంటి ఆలోచనలు సాయంశాఖలో కల్గేట్లు చూడాలి. ప్రతి శాఖ నుండి కొత్త కార్యకర్తలు తయారుకావాలి.

## ఉద్యోగుల శాఖ (ప్రభాత్ లేదా రాత్రి) ద్వారా కోరుకునేవి

ప్రభాత్ లేదా రాత్రి శాఖల ద్వారా సేవా కార్యక్రమాలు, సమాజాన్ని వివిధ విషయాల్లో జాగృతం చేయటం కోసం జరిగే అన్ని పనుల్లో పాల్గొనడం, సంఘ ఆర్థికస్థితిని బలోపేతం చేయడంలాంటివి కోరబడతాయి. ఇక్కడున్న కార్యకర్తల్లో ప్రభాత్ లేదా రాత్రి శాఖలకు చెందినవారు తమ తమ శాఖలు ఏదైనా సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నాయా లేదా? సామాజిక పరివర్తన కార్యంలో మన శాఖా స్వయంసేవకులు పాలుపంచుకుంటున్నారా లేదా? వారి ఇళ్ళల్లో సామాజిక సమరసత కనుగుణమైన వ్యవహారం ఉందా? వారి ఇళ్ళల్లో హిందూత్వాన్ని ప్రతిబింబించే సంఘప్రేరిత సంస్కారాలు కన్పిస్తున్నాయా? లాంటి విషయాలు ఆలోచించాలి. ఈ సందర్భంలో నాకు ఒక సంఘటన గుర్తుకొస్తోంది. లెక్చరర్ అయిన ఒక కార్యకర్త. ఆయన కూతురు రంగులు అద్దే పని నేర్చుకుంది. ఒకసారి తండ్రివద్దకొచ్చి 'నాకు తాజ్‌మహల్ బొమ్మను బట్టపై గీసి ఇవ్వండి. దానికి నేను రంగులు అద్దుతాను' అన్నది. ఆ కార్యకర్త బౌద్ధిక్ ప్రముఖ్ కూడా. ఆయన తన కూతురుతో ఇలా అన్నాడు. 'అమ్మా! మనకు తాజ్‌మహల్ బొమ్మ దొరకదు. అయితే డాక్టర్జీ స్మృతి మందిరం బొమ్మ ఉంది దానికి రంగులు వెయ్యి. ఇంకా కావాలంటే బేలూరు మఠం ఉంది. సోమనాథ మందిరం ఉంది. అయోధ్యలో కట్టబోయే శ్రీరామ మందిరంకూడా



ఉంది. వీటికి రంగులు అద్దాలనుకుంటే బాగుంటుంది. మన ఇంట్లో తాజ్‌మహల్ మాత్రం లేదు అన్నాడు. ఈ విధంగా నా జీవితంలో హిందుత్వం ప్రతిబింబించే సందర్భాలున్నాయా అని ఆలోచించాలి. శిశు స్వయం సేవకులతో ఈ పనిని మనం అపేక్షించలేం. ఎందుకంటే వారు వాళ్ళ ఇళ్ళల్లో నిర్ణాయక శక్తికాదు కాబట్టి. ప్రభాత్ శాఖా స్వయంసేవకులు వారి కుటుంబాల్లో ప్రముఖ వ్యక్తులై ఉంటారు. కనుక వారి కుటుంబ జీవనంలో హిందుత్వాన్ని ప్రతిబింబించే అవకాశం ఉందా? సామాజిక సమరసత నిర్మాణం చేసే వ్యవహారం ఉందా? వారు నివసిస్తున్న వీధిలోని మిగతా కుటుంబాలవారితో కలిసి పనిచేసే అలవాటు కలిగి ఉన్నవారేనా?

సాయం శాఖ నుండి మనం ఏం కోరుకుంటున్నామో ఆలోచించాలి. ప్రభాత్ లేదా రాత్రి శాఖల నుండి ఏం కోరుకుంటున్నాం. వీటిని మనస్సులో పెట్టుకుని, దైనికశాఖపట్ల తమకు ఎంత నిష్ఠ, భక్తి ఉందో ఆలోచించుకోవాలి బిజెపి ఎన్నికల్లో ఎట్లా విజయం సాధిస్తుంది? బ్యాంక్‌లో, కాలేజీలో జరిగే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు? లాంటి విషయాలు ఇతరులు ఆలోచించేవి. 'నేను కార్యవాహను, నేను ముఖ్య శిక్షక్‌ను. నాకు సంఘబాధ్యత ఉంది. నేను దైనికశాఖకు అధిక ప్రాముఖ్యత నిస్తాను' అని ఆలోచించాలి.

రెండు దేశాల మధ్య యుద్ధం జరిగింది. ఓడిపోయిన దేశానికి చెందిన ప్రజలు ఒకచోట కూర్చొని మనం ఎందుకు ఓడిపోయాం అని కారణాలు ఆలోచిస్తున్నారు. అందులో ఒకరు యుద్ధంలో మన సేనాపతి రెండు గుర్రాలపై స్వారీ చేస్తూ అందరికన్నా ముందున్నారు. అంతలో అతని గుర్రాలు కూలబడ్డాయి. దాంతో సేనాపతి క్రిందపడిపోయాడు. కాబట్టే ఓడిపోయాం అన్నాడు. అందులోనే ఇంకొకరు యుద్ధంలో ఉపయోగించే గుర్రాలకు ప్రత్యేక శిక్షణ నిస్తారు. మరలాంటపుడు ఆ గుర్రాలు ఎలా కూలబడ్డాయి' అన్నారు. దానికి ఇంకొకడు 'గుర్రాలకు నాడాలు కొట్టారు. అయితే ఈ

గుఱ్ఱానికి కొట్టిన నాడాలు ఊడిపోయాయి. దాంతో అవి కూలబడ్డాయి' అన్నాడు. విచారణ సమితిలోని మరొక వ్యక్తి 'నాడాలు కొట్టడానికి అనుభవమున్న వ్యక్తి ఉంటాడు. కానీ నాడాకు కొట్టిన ఒక మేకు ఊడిపోవడంవల్ల అవి కూలబడ్డాయి' అన్నాడు. యుద్ధంలో దేశం ఓడిపోవడానికి కారణం గుర్రానికి కొట్టిన నాడాలో ఒక మేకు ఊడిపోవడమే అని తేల్చారు ఆ విచారణ సమితి సభ్యులు.

## అధిక పరిశ్రమ అవసరం

దేశంలో హిందుత్వాన్ని ప్రభావశాలిగా రూపొందించాలంటే మనశాఖ బలపడాలి. ఈ ఆలోచన మనస్సులో పెట్టుకొని 'నా గుఱ్ఱానికి కొట్టిన నాడాలలో మేకు ఊడిపోకుండా' చూసుకోవాలి. సైన్యానికి సంబంధించిన ఒక వాక్యం గుర్తుకొస్తోంది. 'శాంతి సమయాల్లో ఎక్కువ చెమట చిందిస్తే యుద్ధసమయంలో తక్కువ రక్తం కోల్పోతాం' (Give more sweat in peace time then you will loose less blood in war time) ఈ వాక్యంలోని మొదటి భాగం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. మనకున్న సమయంలో నిరాశ వదిలిపెట్టి సంఘశాఖ అధికశక్తివంతంగా, ఎక్కువ విస్తరణ జరిగేట్లు, ఎక్కువ పరివర్తన (మార్పు) తీసుకువచ్చేంత స్థాయి కలదానిగా తీర్చిదిద్దాలి. ఇలాంటి ఆలోచన చేసే కార్యకర్తలు తయారైతే మన ప్రాంతం దేశంలో ఒక ప్రభావశాలి అయిన ప్రాంతం అవుతుంది.

## కార్యకర్తలో కోరుకునే గుణాలు

1. మనం ప్రతి ఒక్కరిపట్ల ఆదరం, ఆత్మీయత, ప్రేమ, శ్రద్ధ, విశ్వాసం మొదలైన భావాల్ని పెంచుకోవాలి.
2. వేర్వేరు మనస్తత్వాలుగల వ్యక్తులు మన పరిచయంలోకి వస్తుంటారు. వారందరికీ మనం మాధుర్యాన్ని పంచిపెట్టాలి. దీనికోసం స్నేహ పూరిత వ్యవహారం కల్గిఉండాలి.



3. ధ్యేయంతో ఏకరూపత సాధించాలి. మాట్లాడినా, లేచినా, నిద్రించినా, మేల్కొన్నా అన్ని సమయాల్లో అంతఃకరణలో, జీవనంలో ధ్యేయమే కన్పించాలి. అప్పుడే మన మాటలకు శక్తి వస్తుంది. మనం ఎవరితోనైనా మాట్లాడితే అతను మన మాట వింటాడు. మనం ఏదైనా చేయాలని చెబితే, చేయడానికి సిద్ధపడతాడు.
4. ప్రతి స్వయంసేవక్ ఆదర్శవంతంగా ఉండేందుకు ప్రయత్నం చేయాలి. మనస్ఫూర్తిగా సేవచేయడానికి నేను సిద్ధం అని దృఢ నిశ్చయం చేసుకోవాలి. దేశసేవలో నా పాదం ఎప్పుడూ మడమ తిప్పదు. దాని కొరకు మంచి శారీరక పటుత్వం, మనస్సు, స్థిరమైన బుద్ధి, ఆత్మవిశ్వాసం తొణికిసలాడే హృదయం, విజిగీషుప్రవృత్తి లాంటి గుణాలతో ఆదర్శ స్వయంసేవకుడిగా జీవనం గడుపుతూ ఇతరులు అలా జీవించడానికి సహకరించాలి.
5. సంఘ కార్యం పూర్తిచేయటమే నా పవిత్ర కర్తవ్యం. అందుకొరకు అవసరమైన విధంగా బుద్ధి, శారీరక క్షమతలో అవసరమైన మార్పులను తెచ్చుకుంటాను. తద్వారా ఈ పవిత్ర కర్తవ్యాన్ని మంచి పద్ధతిలో, నైపుణ్యంతో పూర్తి చేయగలను అనే ఆలోచన ప్రతి నిత్యమూ చేయాలి.
6. సర్వశ్రేష్ఠమైన కార్యకర్త గురించి శ్రీమద్ భగవద్గీతలో ఒక శ్లోకం ఉంది.

'ముక్త సంగోఽనహంవాదీ ధృత్యుత్సాహ సమన్వితః
సిద్ధ్యసిద్ధ్యో ర్నిర్వికారః కర్తాసాత్త్విక ఉచ్యతే'

(అధ్యాయం 18, శ్లోకం 26)

Scanned with CamScanner

నిస్సంగుడైన వారిలో అహంకారం ఉండదు. ఎవరివద్ద ధైర్యం ఉంటుందో ఆకాంక్ష, ఉత్సాహం ఉంటుందో, పనిలో జయం లభించినా, విజయం లభించినా లాభం, నష్టం అనే ఆలోచన ఉండదో, అలాంటి వాడిని సాత్త్విక కార్యకర్త అంటారు.

7. మన కార్యకర్తలో కేవలం భావన ప్రధానం కాదు. ఎందుకంటే భావన ద్వారా ఒక్కొక్కసారి అవివేకంతో కూడిన, అనాచార, అత్యాచార కార్యాలు చేసే అవకాశం ఉంటుంది. భావన తీవ్రంగా ఉండాల్సిందే. అయితే దానిపై వివేకం అనే అంకుశం ఉండాలి. దానిపై ధ్యేయనిష్ఠ ప్రభావం ఉండాలి. దాని ద్వారా శ్రేష్ఠమార్గంలో మన ప్రగతి సాగిపోవాలి. మనం అలాంటి మార్గంలో పయనించాలనే భావన దేనికోసం?

8. అప్పుడప్పుడు మనం పనిచేస్తున్నప్పుడు వ్యక్తిగత అహంకారం మనస్సులో ప్రవేశిస్తుంటుంది. అహంకారం చాలా నీచమైంది. నాకు అహంకారం లేదు అనే అహంకారం కల్గుతుంటుంది. ఒకసారి అహంకారమనేది కల్గితే ఇక దుర్గుణాలనే సైన్యం మనలో ప్రవేశిస్తుంది. అవి వచ్చిన తర్వాత వాటిని వెళ్ళమని చెప్పలేం. అపుడు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లామనుకోవడం ఆత్మవంచన అవుతుంది. ఇలాంటి వికారాలనుండి విముక్తి పొందడానికి రాష్ట్రోపాసన రూపంలో జరిగే శాఖను ఏకాగ్రచిత్తంతో నడపడం అవసరం. ప్రతి రోజూ ఈ దృష్టితో మనమంతా ఆలోచించాలి.



# సంఘకార్యంలో సంపర్క విభాగం

శ్రీ కౌశల్ కిశోర్

మనం మన సంఘ పనిని ఆవశ్యకతానుసారము కొత్త, కొత్తమార్గాలలో, పద్ధతులలో చేస్తుంటాము. పూర్వము చేశాము. ఇప్పుడు చేస్తున్నాము. భవిష్యత్తులో కూడా చేస్తాము. కాని మూల సిద్ధాంతము మాత్రము స్థిరము. కార్యపద్ధతిలో మార్పు తీసుకువస్తాము. సంఘప్రారంభములో కేవలము శారీరక్ కార్యక్రమాలు నడిచేవి. శారీరక్ విభాగము మాత్రమే ఉండేది. వారానికి ఒకసారి బౌద్ధిక్ జరిగేది. ప్రారంభంలో బౌద్ధిక్ విభాగం ఉండేదికాదు. అలాగే సంఘ ప్రారంభంలో గురుదక్షిణ ఉండేదికాదు. గురుదక్షిణ ప్రారంభం అయిన తరువాత, ప్రారంభంలో డాక్టర్జీ ఒక్కరే లెక్కలు చూసేవారు. తరువాత తరువాత లెక్కల గురించి వ్యవస్థ విభాగం ప్రారంభమైంది. ఈవిధంగా సంఘం వికాసము చెందుతున్న కొలది అవసరానుగుణంగా వివిధ విభాగాలను ప్రారంభం చేశాము, అవి శారీరక్ విభాగము, బౌద్ధిక్‌విభాగము, వ్యవస్థ విభాగము, సేవా విభాగము. అలాగే ప్రచార ప్రసార విభాగము, సంపర్క విభాగము ఇవి రెండు కొత్తవి.

సంఘం ఏ ఉద్దేశ్యంతో ప్రారంభం అయ్యిందో మనకు తెలుసు. సంఘం యొక్క ముఖ్య ఉద్దేశ్యం హిందూ సంఘటన అని కొందరు, సౌశీల్య నిర్మాణమని కొందరంటారు. వాస్తవానికి సంఘం ఉద్దేశ్యం ఈ రెండు. ధ్యేయము, కార్యపద్ధతుల్లో అంతరం ఉంటుంది. మన ధ్యేయము సర్వాంగీణ ఉన్నతి, అంటే అన్ని రంగాలలో ఉన్నతిని సాధించటం.

ప్రభుత్వం అన్ని రంగాల ఉన్నతి కొరకు రోడ్లు - భవనాలు, నీటిపారుదల, విద్య, సాంఘిక సంక్షేమము వంటి శాఖలను నెలకొల్పుతుంది.

Scanned with CamScanner

అలా ఆయా శాఖల ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించడానికి కృషి చేస్తుంది. సంఘం అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వం మాదిరిగా తయారుచేయదు. అదేవిధంగా సంఘం ప్రభుత్వం యొక్క అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూడదు. ప్రభుత్వం వలన అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యంకాదు. సమాజంలో పరివర్తన వస్తేనే సర్వాంగీణ ఉన్నతి సాధ్యమవుతుంది. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి సంఘం ద్వారా రాష్ట్రనిష్ఠ, దేశభక్తి కలిగిన వ్యక్తులను తయారు చేస్తాము, వారికి ప్రేరణ ఇస్తాము, దేశంలో ఏదో ఒక పనిని వారు ప్రారంభం చేస్తారు. ఆవిధంగా ప్రారంభమైనవే బి.కె.ఎస్., విద్యాభారతి, ఎ.బి.వి.పి. మొదలగు వివిధ క్షేత్రాలు. ఆవిధంగా ఇప్పటివరకు దాదాపు 40 వివిధ క్షేత్రాలను ప్రారంభం చేశాము. వాటి ద్వారా సమాజ పరివర్తన కొరకు ప్రయత్నం చేస్తాం.

ప్రపంచంలోని మేధావులు చెప్పే విషయమేమనగా దేశంలో ప్రభుత్వపు అదుపు ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది. అందుకే ప్రభుత్వంపై ఆధారపడకూడదు. ప్రభుత్వం ఆధారంలేకుండా పనిచేయాలి.

వినోభాభావే అన్నట్లు 'అసర్కార్' అదే సరియైన సర్కార్. Non Government వ్యవస్థ Effective Government అవుతుంది. Non Government వ్యవస్థ ఏ దేశంలో నడుస్తుందో ఆ దేశం మంచిగా నడుస్తుంది. ఆవిధంగా Non Government అంగాలుగా ఎ.బి.వి.పి., వి.హెచ్.పి, స్వదేశీలాంటి సంస్థలను ప్రారంభం చేశాము.

ఇంకొకవైపు బి.ఎమ్.ఎస్., వి.హెచ్.పి. క్షేత్రాలలో కార్యకర్తలు మంచివారు, వాటి ఆలోచనా విధానం మంచిదే అయినా ఫలితం లభించాలంటే జనసమర్థన లభించాలి. మరి జన సమర్థన ఆవశ్యకతను ఎలా పూర్తిచేస్తారు. సంఘం శాఖాకార్యం, వివిధ క్షేత్రాలు వాటి పనిని వారు చేస్తుంటారు. జన సమర్థనను పొందటానికి సంఘం రెండు క్రొత్త విభాగాలను



ప్రారంభం చేసింది. అవి 1. ప్రచార ప్రసార విభాగము, 2. సంపర్క విభాగము.

ప్రచార ప్రసార విభాగము పని: ఈ విభాగము పని ప్రధానంగా Media మాధ్యమంగా జరుగుతుంది. 1. వార్తాపత్రికలు, 2. టి.వి., రేడియో, 3. ఆడియోకాసెట్స్, 4. వీడియో కాసెట్స్ 5. చిన్న, పెద్దగోష్ఠులు నడపడం వంటి మార్గాలద్వారా జన సమర్థనను పొందటం.

శ్రీ దత్తోపంత్ ఠేంగ్డీ అన్నట్లు సంఘం ఏ పనిని స్వయంగా చేయదు. కాని ఏ చిన్న మంచి పనిని విడిచిపెట్టదు. అంటే స్వయంసేవకులే ఆ పనిని చేస్తారు. విశ్వవిద్యాలయం నాగరికులకు విద్యను అందిస్తుంది (Educate) అందులో తయారైన ఇంజనీర్లు, డాక్టర్లు, వంతెన నిర్మాణమును, రోడ్ల నిర్మాణమును, రోగులను పరీక్షించడం వంటి పనులను చేస్తారు. కాని విశ్వవిద్యాలయము స్వయంగా ఆయా పనులను చేయలేదు. అదేవిధంగా సంఘం కూడా. సంఘంలో తయారైన స్వయంసేవకులు మంచిపనిని చేస్తారు. స్వయంగా సంఘం చేయలేదు. సంఘంలోని కొందరు వి.హెచ్.పి., బి.జె.పి. వంటి క్షేత్రాలలో పనిచేస్తున్నారు.

## సంపర్క విభాగము పని

స్వయంసేవకులు కానివారి మధ్య పనిచేయటం సంపర్క విభాగము పని. కాని, స్వయంసేవకుల మధ్య పనిచేయటంకాదు. మీ మనసులలో ఇంతవరకు సంపర్క విభాగం పనిపై కొన్ని ఆలోచనలు ఉండవచ్చు.

1. పాత స్వయంసేవకుల మధ్య పనిచేయడం.
2. బాగా గురుదక్షిణ ఇచ్చేవారితో సంపర్కం పెంచుకోవడం
3. ప్రభుత్వ అధికారులతో సంపర్కం పెంచుకొని వారిద్వారా ప్రభుత్వంలో ఏవైనా పనులు అవసరమైతే వాటిని చేసుకోవడం.

Scanned with CamScanner

4. వివిధ క్షేత్రాల మధ్య సమన్వయం చేకూర్చడం.

ఇవేవికూడా సంపర్క విభాగం పనులుకావు. వీటి విషయంలో సంఘం ఆలోచిస్తుంది. అవసరం దృష్ట్యా ఈ పనులను మనకు సూచిస్తే మనం చేయాలి.

సమాజంలో 26 శ్రేణులుగా మనం వ్యక్తులను గుర్తించడం జరిగింది.

మొదటిపని: ప్రతి జాగ్రఫికల్ యూనిట్ ప్రకారము ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలి. అందులో 26 లెడ్జర్స్ తయారుచేయాలి. ఆ లెడ్జర్స్‌లో ఆయా శ్రేణులలోని "Trend Setter" మరియు Opinion maker పేర్లు, అడ్రసు, టెలిఫోన్ నంబర్లు వ్రాయాలి.

ఉదా. మన నగరములో 250 మంది అడ్వకేట్స్ ఉంటారు. వారిలో Trend Setters, Opinion makers 15 మందిదాకా ఉంటారు.

మనం ఆ 15 మంది గురించి ఆలోచించాలి. ప్రతి శ్రేణికి సుమారు 10 మంది అనుకుంటే మొత్తం 260 మంది మన Target. వారి గురించి మనం ఆలోచన చేస్తాం. మనం ఎవరితో సంపర్కం చేస్తామో వారితో శాఖలను ప్రారంభం చేయటం మన పనికాదు.

ఈ జాగ్రఫికల్ యూనిట్‌లోని 260 మందిని మనం Cultivate చేయాలి. సంస్కారం ఇవ్వాలి. అదే విధంగా వారిని Educate చేయాలి.

1. ప్రత్యక్షంగా శాఖా కార్యక్రమాలకు వారిని తీసుకురావచ్చు. అదీ అవకాశమును బట్టి .
2. సంఘం యొక్క వివిధ క్షేత్రాలలో వారిని తీసుకువచ్చేటట్లు చేయవచ్చు.
3. మన జ్యేష్ఠ కార్యకర్తలతో వారిని వ్యక్తిగత పరిచయము చేయించవచ్చును. ఇది రెండు రకాలుగా చేయవచ్చును.



(అ) వరిష్ఠ కార్యకర్త విడిది చేసిన స్థలానికి వారిని తీసుకురావచ్చును.

(ఆ) లేదా మన వరిష్ఠ కార్యకర్తనే వారి దగ్గరకి తీసుకుపోవచ్చును.

చాలా మంది మన కార్యక్రమాలకు రావాలంటే ఇష్టపడరు. వారిని వ్యక్తిగతంగా కలవాలి. వచ్చేవారిని తీసుకురావాలి.

4. మన సంఘ సాహిత్యమును వారిచే చదివించాలి.

## Educate చేయటం వలన ఉపయోగాలు

1. మన వివిధ కార్యక్రమాలు జరుగుతుంటాయి. అందులో వక్త, అధ్యక్షులు అవసరము ఉంటుంది. వివిధ క్షేత్రాలలో వారిని Office Bearers గావినియోగించుకొనవచ్చును.
2. సమాజంలో వివిధ సమస్యలు ఉన్నాయి. ఉదా: దళిత క్రైస్తవులకు రిజర్వేషన్, మత ప్రాతిపదికగా రిజర్వేషన్లు, ముస్లింలు రిజర్వేషన్ కావాలని అడుగుతున్నారు.
3. Open Competetion నడపండి అంటారు. మార్కెట్‌లో ఎవరి సరుకు నాణ్యత ఉంటే వారి వస్తువులకు ధర వస్తుంది అంటారు. ఆవిధంగా చేస్తే భారత ఉత్పత్తిదారులు వెనుకబడిపోతారు.
4. 1953 ముందు స్థితికి కాశ్మీర్‌ను తీసుకెళ్ళామని ఫారూక్ అబ్దుల్లా అంటున్నారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఫారూక్ అబ్దుల్లాకు మద్దతునిస్తున్నాయి.

ఇలాంటి విషయాలలో ప్రజల Opinion, Opinion makers ద్వారా Letters to the Editor కువ్రాయించ వచ్చును. వ్యాసాలు వ్రాయవచ్చును, వ్రాయించవచ్చును. ఉపన్యాసాలు ఏర్పాటు చేయవచ్చును. వారి పేరు మీద కరపత్రాలు వేయించవచ్చును, వాల్‌పోస్టర్లు వేయించి వాటి క్రింద వారి పేర్లు

Scanned with CamScanner

వ్రాయించవచ్చును. ఈవిధంగా వివిధ సమస్యలపై మన అభిప్రాయం సమాజానికి తెలుస్తుంది. అప్పుడప్పుడు లైన్స్‌క్లబ్ వారు, రోటరీ క్లబ్‌వారు మాకు నుంచి వక్త కావాలని అడుగుతారు. ఇట్లాంటి వాటికి ప్రచారక్ వెళ్తే ఒక ప్రభావము ఉంటుంది. **Social Status** కల్గిన వ్యక్తిని కనుక మనం పంపినట్లైతే ప్రభావము వేరొకరకంగా ఉంటుంది.

దినపత్రికల సంపాదకులకు వారితో ఉత్తరాలు వ్రాయించవచ్చును. ఏదైనా ఒక సమస్యపై వచ్చిన వ్యాసమును మెచ్చుకుంటూ గాని, విమర్శిస్తూగాని **(Appreciation, Condemnation)** ఉత్తరాలు వ్రాయించవచ్చు. ఇది కూడా ఒక పని.

ఇట్టి పథకాలను ఇంకా పెంచవచ్చు. క్రొత్త వాటిని మీరు ఆలోచించవచ్చు.

మహిళా సమావేశాలను విశ్వహిందూ పరిషత్, విద్యాభారతి వారు నిర్వహిస్తున్నారు. సంపర్క విభాగం నుంచి శ్రేణీ వారీగా సూచీలను తయారు చేస్తున్నట్లే మహిళల సూచీని తయారు చేయవలెను. వారితో సంభాషించడానికి సంపర్క విభాగ్ కార్యకర్తలుగా మహిళలను నియుక్తి చేయాలి.

మీ మనస్సులో పెద్ద పెద్దవారిని కలవాలని నిర్ణయమై ఉండవచ్చు. వారిని తప్పక కలవవలసిందే. అది మంచిదనే, కాని చిన్న, చిన్న గుడిసెలలో నివసించే వారు 40% ఉన్నారు. వారిని ఉపేక్షించరాదు. వారిలో ముఖ్యులు ఉంటారు. వారి సూచీ తయారు చేయాలి. సంఘర్షణ చేయవలసి వచ్చినప్పుడు, ప్రదర్శన చేయవలసి వచ్చినప్పుడు సంఖ్యాబలము అవసరము. ఈ రెండింటికి అక్కడినుండే లభిస్తారు. ఇక్కడికి కూడా మన పనిని తీసుకొనిపోవాలి.

కార్యము యొక్క యోజన చేస్తున్నప్పుడు ప్రతియూనిట్‌లో ఒక



కార్యకారిణీ మండల్ ఉండవలెను. అందులో, సంఘచాలక్, బౌద్ధిక్ శిక్షణ ప్రముఖ్, సంపర్క ప్రముఖ్, సేవా ప్రముఖ్, ప్రచార, ప్రసార ప్రముఖ్, సమానస్థాయి యోగ్యత ఉన్న వారిని మరి కొంతమందిని చేర్చుకొనవచ్చును. (దీనిని ప్రకోష్ఠ అంటాము) వీరికి 15 రోజులకు ఒకసారి బైఠక్ జరగాలి. ఇందులో మొత్తం యోజన గురించి ఆలోచన చేయాలి. ఎవరు ఎవరితో కలవడానికి పంపుతున్నాము, ఎవరు ఎవరితో సంపర్కను చేయడానికి వెళ్ళాలో ఆలోచన చేయాలి. ఎవరినైనా ప్రతిష్ఠిత వ్యక్తిని కలవటానికి ప్రకోష్ఠలో తగిన వ్యక్తి లేకపోతే బయటవారిని ఎవరిని తీసుకొని వెళ్లాలి అని ఆలోచన చెయ్యాలి. ప్రతి రోజు కలవడానికి ఆలోచన చేయం, సర్వసామాన్యమైన విషయమేమనగా వ్యక్తి స్వార్థము కలిగి ఉండడము వలన మందిరమునకు వెళ్ళుచున్నాడు, యోగాసనముల వలన ఆరోగ్యం పెరుగుతుంది. దేశంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. విద్యాలయాలు ఉన్నాయి. ఎంతమంది దేశభక్తులున్నారు? వ్యక్తిగత నిష్ఠ ద్వారా రాష్ట్రభక్తి, దేశభక్తి నిర్మాణం కావాలి. ఇందుకొరకు శాఖ ఉంది. శాఖ కార్యక్రమాలు ఉన్నాయి.

శ్రేణివారి లేదా రెండు, మూడు శ్రేణులు కలిసి **(Prof. Lect, Doctors Advocates)** అయినా సరే ప్రతినెలగాని, రెండు నెలలకుగాని ఒకసారి G... together చేయాలి. ఇందులో దేశహితను గురించి, సంఘం వివిధ కార్యా... గురించి మాట్లాడాలి. ఇది సంపర్క విభాగను యొక్క పైకి కనిపించే ప... మనము వ్యక్తిగతముగా కలవడము అనేది పైకి కనిపించదు. ఈ సమావేశాల... **(Get together)** 80% స్వయంసేవకులు కానివారు. 20% స్వయం సేవకులు ఉండాలి. సమయానుసారము (ప్రతినెలకుగాని, రెండునెలలకు గాని) సమావేశాలు జరపాలి. ఆ విధంగా **organise** చేయాలి.

మనం శ్రేణివారి సూచీలను ఎలా తయారుచేస్తామో అలాగే హిందువులు

Scanned with CamScanner

కానివారు, స్వయం సేవకులు కానివారు, సంఘానికి వ్యతిరేకుల యొక్క సూచీ తయారుచేయాలి. సూచీలోని వ్యక్తులకు సంఘముతో ప్రత్యక్ష సంబంధము కలిగించేదే సంపర్క-విభాగము పని. మనం జరిపే గోష్ఠిలో వారిని పిలవాలి. మామాట వినండి, మీరు చెప్పండి అనే ధోరణిలో ఉండాలి. వాదనలో దిగవద్దు, మన దృష్టికోణము చెప్పాలి.

ప్రకోష్టలో ప్రచారక్, కార్యవాహ ఉండాలని చెప్పటంలేదు. బాగా ఆలోచించాకే ఈ విషయములో చెప్పాను. వారికి సూచన ఇవ్వాలి. వారు వస్తే రావచ్చు లేదంటే రాకపోయినా ఫరవాలేదు. (వారి అనుకూలము) బైఠక్ నిర్వహించడం సంపర్క-ప్రముఖ్ నిర్వహించాలి. ఆ బైఠక్ సంఘచాలక్‌తో జరగాలి. బైఠక్ యొక్క నివేదిక సరిగ్గా ప్రచారక్, కార్యవాహగారికి చెప్పాలి, కార్యవాహ శాఖాపని, ఇంటిపని, శాఖేతర వివిధ పనులు చేయవలసి ఉంటుంది. సంపర్క-విభాగం పనిభారం వారిపై మోపితే శాఖలు క్షీణిస్తాయి. శాఖలు క్షీణిస్తే సంఘం ప్రాణం పోతుంది. (శాఖ సంఘప్రాణం) రూపము, గీతాపుస్తకము, ఖడ్గము ఉండి ప్రాణంలేకపోతే లాభం లేదు. సంఘం యొక్క యోజనానుసారము మనం పనిచేస్తాము. కార్యవాహను పిలవకపోతే అతనికి కడుపులో నొప్పివస్తుంది (నొచ్చుకోవచ్చు). సర్ సంఘచాలక్, సర్ కార్యవాహ వివిధ క్షేత్రాల బైఠక్‌లలో, కార్యక్రమాలలో ఉంటారుకదా! కార్యవాహ వివిధ క్షేత్రాలతో పాటు శాఖ పనిలో నిమగ్నమవ్వాలి. ఇది మొత్తం Quality Work, numbers is not important.

ప్రశ్న: హిందువులుకాని వారితో ఎలా కలవాలి?

జ: నీ స్నేహితులు, వారి స్నేహితులలో (Common friends) ఇద్దరికి స్నేహితులు ఎవరు ఉంటారో వారి ద్వారా కలవాలి.

ఉదా: శ్రీ గురూజీ ఒకసారి జిలానీని కలకత్తాలో కలిశారు. తరువాత



గురూజీ ఒక చారిత్రాత్మకమైన ప్రకటన ఇచ్చారు. "Muslims can come to sakha. but they must follow culture of this land" రుస్తుం ముస్లిం కానప్పటికి ముస్లింలు వారి పిల్లలకు రుస్తుం పేరు పెడుతున్నారు. అలాగే ముస్లింలు ఈ దేశంలో నివసిస్తున్నప్పుడు రాము, కృష్ణ, పేర్లు ఎందుకు వారి పిల్లలకు పెట్టడములేదు. అప్పుడు జిలానీ అన్నారు. ప.పూ. గురూజీ ఒక మహాపురుషుడని.

కేరళలో జరిగిన బాల గోకులంలో ఒక క్రిస్టియన్ బాల స్వయంసేవక్ కృష్ణుడి బొమ్మను కొని వారి ఇంట్లో పెట్టుకున్నాడు. (ఈ విషయములో స్వయంసేవక్ తండ్రికి, కార్యవాహకు మధ్య కొంత చర్చ జరిగింది. కృష్ణుడి బొమ్మను ఇంట్లో గౌరవస్థానములో ఉంచుకోవచ్చు. పూజించనవసరము లేదని కార్యవాహ చెప్పారు.)

ఒంగోలులో జరిగిన సంఘశిక్షావర్గలో నాకు ఒక ముస్లిం స్వయంసేవక్ ప్రబంధక్‌గా ఉన్నారు. వారి పేరు కరీమ్ భాస్కర్. ఎట్లా? అని అడిగితే కరీమ్ తన పేరనీ, భాస్కర్ అనేది స్వయంసేవకులు పెట్టారనీ జవాబు ఇచ్చాడు. అతడు గురూజీ నుండి అనుమతి పొంది శాఖలో ప్రవేశించాడు. ఇప్పుడు ఆ స్వయంసేవక్ ఒక మహానగరానికి కార్యవాహగా ఉన్నారు. ప్రారంభంలో కుటుంబం వారు వ్యతిరేకించారు, తరువాత వారి కమ్యూనిటీ వారు వ్యతిరేకించారు. ఇప్పుడు వారు వ్యతిరేకించడం లేదు. వారు సహాయం చేస్తున్నారు.

Scanned with CamScanner

# అమృతకణాలు

1. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దృష్టిలో భారతదేశంలోని ప్రతి ఒక్క భూభాగం పూజనీయమూ, వందనీయమూ, మాతృమూర్తి మమతతో నిండినదే.
2. ఈ దేశము మాదికాదు నాది.
3. తల్లి ఎవరికోసం ఆలోచిస్తుందో అతడు పుత్రుడు; ఎవరైతే తల్లి కోసం ఆలోచిస్తాడో అతడు సుపుత్రుడు.
4. భారతమాత అఖండత్వాన్ని రక్షించడమే స్వాతంత్ర్యాన్ని రక్షించడమవుతుంది.
5. 'భారత్‌మాతాకీ జయ్' - ఇది నినాదం కాదు మంత్రం.
6. 'భారత్‌మాతాకీ జయ్' అనే మంత్రాన్ని గుండెల్లో నింపుకోండి.
7. భారతమాత రక్షణకోసం సర్వస్వాన్ని సమర్పణ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేవాడే, భారతపుత్రుడు.
8. శాఖ సమాజానికి సంజీవని వంటిది.
9. సంజీవని రసం త్రాగి హిందువులు మృత్యుంజయులవుతారు.
10. 'నేను నా కోసం కాదు' ఈ సంస్కారం ప్రభావీ శాఖ ద్వారా కల్గుతుంది.
11. ఏకత, బంధుత్వం, సమత, హిందూధర్మం, హిందూ సమాజం, భారతమాత సేవ, రక్షణల కోసమే నేను అనే సంస్కారాలు శాఖ ద్వారా లభిస్తాయి.
12. ఆపదల నుండి దేశాన్ని రక్షించడానికి పరమేశ్వరుడు ఎవరినైతే సృష్టించాడో, వాళ్ళలో మనమూ ఒకరం.



13. హిందూ సమాజ సుఖమే నా, నా కుటుంబ సుఖం - ఇదే జాతి ధర్మానికి మూలమంత్రం.
14. స్వదేశహితమే మన జీవిత ఏకైక ధ్యేయం.
15. శక్తి లేకుంటే దేశధర్మాలు రక్షించబడవు.
16. శక్తి ఉపాసనే నేటి యుగధర్మం.
17. కష్టపడటం ద్వారా స్వార్థ పరత్వాన్ని పోగొట్టుకొని, శ్రద్ధతో ఇచ్చేదేదైనా నిజమైన సమర్పణ అవుతుంది.
18. ధనానికి పేదవాడవైనా ఫర్వాలేదు దేశభక్తితో ధనవంతుడవుకా.
19. మన దృష్టికోణం రాజకీయమైందికాదు జాతీయమైంది.
20. భక్తుడంటే తనుచేస్తున్న పని నుండి వేరుకాజాలనివాడు.
21. సంఘకార్యం కఠినమైంది కాబట్టే చేయడానికి యోగ్యమైంది.
22. దేశం కోసం జీవించాలి; మరణించడం కాదు.
23. మన జీవితాన్ని మనమే చరితార్థం చేసుకోవాలి.
24. నేను కాదు నీవే.
25. నేను సంఘంకోసం; సంఘం నా కోసం కాదు.
26. శుద్ధ సాత్త్విక ప్రేమ మన పనికి ఆధారం.
27. ప్రతి ఒక్క కార్యకర్త ఆకర్షణ కేంద్రంగా తయారుకావాలి.
28. స్వయంసేవకుల నిష్ఠపై సంఘం నిలబడుతుంది.
29. సంఘకార్యం ఎవరో ఒక వ్యక్తిది కాదు, మనందరి సాంఘిక కార్యం.
30. స్వయంసేవకులు కాగానే సంఘంకాదు; స్వయం సేవకులతో కూడిన శాఖ అయితేనే సంఘం అవుతుంది.

Scanned with CamScanner

31. ప్రౌఢ స్వయంసేవకులు సంఘానికి 'ప్రతిష్ఠ'.

32. తరుణ స్వయంసేవకులు సంఘానికి 'సామర్థ్యం'.

33. బాల, శిశు స్వయంసేవకులు సంఘానికి 'భవిష్యత్తు'.

34. సంఘశాఖ ధ్యేయం కల్పవృక్ష నిర్మాణం. కల్పవృక్షాన్ని ఉపయోగించడం కాదు.

35. సంఘస్థాన్‌లో ప్రార్థన సంఘానికి ప్రాణశక్తి వంటిది.

36. శాఖపట్ల శ్రద్ధ అంటే దేశంపట్ల శ్రద్ధ.


37. పూర్వజన్మ సుకృతం వల్లనే సంఘం యొక్క ఈశ్వరీయకార్యంలో పాలుపంచుకుంటున్నాను.

38. దేశం అంతటికీ వెలుగు, చైతన్యాలకు కేంద్రం శాఖ కావాలి.

39. శాఖ అనేది ఒక పూజామందిరం లాంటిది.

40. భగవాధ్వజం మన గురువు.

## భగవా ధ్వజం కొలతలు




Scanned with CamScanner